



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

ఎన్టీఆర్ కృష్ణా

సోమవారం 1 సెప్టెంబర్ 2025 పేజీలు 8



# ఆరోగ్య గమ్యానికి సైకిల్ సవారీ..

**పర్యావరణ పరిరక్షణకూ సైక్లింగ్ చేయూత : జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

**ఎన్టీఆర్ జిల్లా, ఆగస్టు 31, మేజర్ న్యూస్ :** ఆరోగ్యం, ఆహ్లాదం.. ఆపై పర్యావరణ పరిరక్షణకూ సైక్లింగ్ చేయూతనిస్తుందని, చిన్నారులు, యువత సైకిల్ సవారీని అలవాటుగా చేసుకొని శారీరక, మానసిక ఆరోగ్యాన్ని సొంతం చేసుకోవడంతో పాటు కాలుష్య రహిత సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని

మిగతా 2లో

# క్రీడాకారులను ప్రోత్సహించటమే లక్ష్యం



- ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య
- క్రికెట్ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు విజయవాడ ప్రీమియర్ లీగ్ ఏర్పాటు
- కేశినేని వెంకట్
- వీరులపాడు మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ విజేత 11బుల్లెట్స్ జమ్మవరం టీమ్
- ముఖ్యఅతిథులుగా హాజరైన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య, కేశినేని ఫౌండేషన్ డైరెక్టర్ కేశినేని వెంకట్

**వీరులపాడు మేజర్ న్యూస్ :** వికసిత్ పంచాయతీలో భాగంగా ఎంపీ కేశినేని శివనాథ్ తన సొంత నిధులతో కేశినేని ఫౌండేషన్ ద్వారా ఏర్పాటు చేసిన ఈ క్రికెట్ టోర్నమెంట్ ద్వారా ఎంతో మంది గ్రామీణ క్రికెట్ క్రీడాకారులకు వారి ప్రతిభ చూపించుకునే అవకాశం

మిగతా 2లో

## మా ముద్దు గణపయ్య... వెళ్లి మాకోసం రావయ్య




**కృష్ణలంక, మేజర్ న్యూస్ :** వినాయక చవితిని పురస్కరించుకుని నగరంలో నిమర్జన ఏర్పాట్లు అంగ రంగ వైభవంగా జరుగుతున్నారు. ఎంతో ఖర్చు పెట్టి గణనాధుని ఊరేగింపులు జరుపుతున్నారు. కానీ ఈ ఏడు మాత్రం చిన్నారులు సైతం తాము ఏరియాలలో తమ సొంత డబ్బులు ఖర్చుపెట్టి విగ్రహాలను ఏర్పాటు చేసుకున్నారు. ఇదే విధంగా కృష్ణలంకలోని భూపేష్ గుప్తానగర్‌లో సన్ని అనే చిన్నారి తమ ఆనందం కోసం తల్లిదండ్రులు ఇచ్చిన పాకిట్ మనీని తన స్నేహితులతో కలిసి తమ దేవుని ప్రతిమ కోసం ఖర్చు పెట్టి, వేడుకలు నిర్వహించడం అందరిని ఆనందానికి గురి చేస్తోంది.. చిన్న వయస్సు నుంచి దేవుని పట్ల ఇంత అపారమైన ప్రేమను ఆ చిన్నారి చూపించడం చూపరులను ఆకర్షిస్తోంది.. చివరి రోజైన ఆదివారం తనకు తోడుగా స్థానికులు కలిసి రావడంతో పాటు కార్యక్రమంలో కూడా పాలుపంచుకున్నారు. కార్యక్రమంలో భాగంగా చిన్నారులు ఏర్పాటు చేసిన లడ్డు వేలం పాటులో చిన్నారి పెద తండ్రి అయిన ధర్మవరపు శివాజీ పాల్గొని లడ్డు వేలాన్ని పాడారు. తమ పిల్లలు దేవుని పట్ల భక్తి శ్రద్ధలతో చిన్ననాటి నుంచే ఎదగడం తమకెంతో ఆనందం కలిగిస్తోందన్నారు.

## అన్నదానాలు మంచి సాంప్రదాయానికి ప్రతీక

టీడీపీ యువ నాయకులు గద్దె క్రాంతి కుమార్

8






## యోగా చేయండి...ఆరోగ్యంగా ఉండండి..

**ఎన్టీఆర్ జిల్లా, ఆగస్టు 31, మేజర్ న్యూస్:** ప్రతి ఒక్కరూ యోగాను చేయడం ద్వారా ఆరోగ్యంగా ఉండవచ్చునని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ లక్ష్మీశ చెప్పారు. కృష్ణా జిల్లా యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్, లయన్స్ క్లబ్ ఆఫ్ విజయవాడ జూబ్లీ హరిత సంయుక్త ఆధ్వర్యంలో ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం ఆవరణలో ఉమ్మడి కృష్ణాజిల్లా స్థాయి యోగాసన పోటీలు జరిగాయి. కలెక్టర్ ముఖ్యఅతిథిగా హజరై పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో యోగాంధ్ర కార్యక్రమాన్ని చాలా చక్కగా నిర్వహించి వరల్డ్ రికార్డును కూడా నమోదు చేశామన్నారు. యోగాను ప్రతి రోజూ సాధన చేయడం ద్వారా శారీరకంగా ఆరోగ్యంగా ఉండటమే కాకుండా మానసికంగా కూడా చాలా ప్రశాంతంగా ఉండవచ్చునని చెప్పారు. రోజులో కనీసం ముప్పై నిమిషాలు యోగా చేయడం ద్వారా చేసే పనిలో నైపుణ్యం పెరుగుతుందన్నారు. చక్కటి ఆరోగ్యానికి యోగా రామబాణం వంటిందని అన్నారు. ప్రస్తుతం పోటీ ప్రపంచంలో అభివృద్ధి వేగంగా జరుగుతుందని, అభివృద్ధితో పాటుగా వచ్చే నెగెటివ్ వేవ్స్ నుంచి తప్పించుకోవాలంటే యోగా ఒక్కటే మార్గమని చెప్పారు. పాఠశాల స్థాయి నుంచే యోగాను విద్యార్థులతో సాధన చేయించాలని కలెక్టర్ అన్నారు. సెంట్రల్ నియోజకవర్గ ఎమ్మెల్యే ఉమా మహేశ్వరరావు మాట్లాడుతూ యోగా అనేది భారతీయుల రక్తంలోనే ఉందన్నారు. చదువుతో పాటుగా యోగాపై కూడా దృష్టి పెట్టాలన్నారు. యోగాలో అంకాల సత్యనారాయణ తనకు గురువు అని చెప్పారు. అన్ని వయస్సుల వారు యోగా సాధన చేయాలన్నారు. లయన్స్ ఇంటర్నేషనల్ జిల్లా గవర్నర్ వీవీపీఎస్ ఆంజనేయులు మాట్లాడుతూ సేవా కార్యక్రమాలు నిర్వహించడమే కాకుండా చక్కటి ఆరోగ్యానికి దోహదం చేసే యోగాసనాల పోటీలను నిర్వహించడం చాలా ఆనందంగా ఉందన్నారు. లయన్స్ ఇంటర్నేషనల్ జిల్లాలో ఉన్న 107 లయన్స్ క్లబ్స్‌లో లయన్స్ జూబ్లీ హరిత క్లబ్ సేవా కార్యక్రమాల్లో ముందుంటుందని ఆంజనేయులు అన్నారు. లయన్స్ క్లబ్‌జూబ్లి హరిత అధ్యక్షుడు కోటా ఫణి మాట్లాడుతూ యోగా అనేది గొప్ప వరమని అన్నారు. అనారోగ్యం నుంచి ఆరోగ్యం వైపునకు నడిపించేంది యోగా అన్నారు. క్లబ్ కార్యదర్శి కాకాని శ్రీనివాసరావు, కోశాధికారి తిరుమలరావు, యోగా గురువు అంకాల సత్యనారాయణ, మాజీ



కార్పొరేటర్ పిన్నంరాజు త్రిమూర్తిరాజు, శాప్ యోగా కోచ్ ఆర్.రవి, కృష్ణాజిల్లా డిస్ట్రిక్ట్ యోగా సన స్పోర్ట్స్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి ఎల్.మురళీకృష్ణ, గుంటూరు జిల్లా యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ కార్యదర్శి వెంకట్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మైత్రి, డి.ధీరజ్ శ్రీకృష్ణ చేసిన యోగాసనాలు ఆకట్టుకున్నాయి. లయన్స్ క్లబ్ పాస్ట్ డిస్ట్రిక్ గవర్నర్ మిరియాల వెంకటేశ్వరరావు, వాకర్స్ అసోసియేసన్ సభ్యుడు నూకల సాంబశివరావు, లయన్స్ జిల్లా సెకండ్ వైస్ గవర్నర్ ప్రసాద రెడ్డితో పాటుగా ఉమ్మడి కృష్ణాజిల్లా నుంచి అధిక సంఖ్యలో యోగ సాధకులు హజరై ఆసనాలు ప్రదర్శించారు.




# ఆరోగ్య గమ్యానికి సైకిల్ సవారీ..

(మొదటిపేజీ తరువాయి)



జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ అన్నారు. జాతీయ క్రీడా దినోత్సవ కార్యక్రమాల్లో భాగంగా అమరావతి రన్నర్స్ ఆధ్వర్యంలో ఆదివారం నగరంలో పెడల్ ఫర్ ఫిట్నెస్ అండ్ యునిటీ ఇతివృత్తంతో నిర్వహించిన సైకిల్ రైడ్ లో కలెక్టర్ లక్ష్మీశ పాల్గొన్నారు. డా. బీఆర్ అంబేద్కర్ స్మృతి వనం నుంచి ప్రారంభమైన ఈ రైడ్ బెంజ్ సర్కిల్, రామవరప్పాడు, బీఆర్టీఎస్ రోడ్డు, గాంధీనగర్, మునిసిపల్ ఆఫీస్, ప్రకాశం బ్యారేజ్, కంట్రోల్ రూమ్, స్టేడియం వరకు మొత్తం 21 కి.మీ. మేర సాగింది. దాదాపు 80 మంది సైక్లిస్టులు ఉత్సా హంగా పాల్గొని ఐక్యతా మార్గంలో క్రీడాస్ఫూర్తిని చాటిచెప్పారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ చిన్నప్పటి నుంచే సైక్లింగ్‌ను హాబీగా మార్చుకొని ముందుకువెళ్లాలని, ఓ మంచి అలవాటు ఎన్నో విజయాలకు సోపానమవుతుందని పేర్కొన్నారు. అందుకే అవగాహన పెంచుకొని సైక్లింగ్ ను అభిరుచిగా మార్చుకోవాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు. లండన్ బి ఎడిన్బర్గ్ బి లండన్ (ఎల్ ఈ ఎల్) సైక్లింగ్ ఈవెంట్ బి 2025లో పాల్గొన్న నిషికాంత్ ను కలెక్టర్ అభినందించారు. కార్యక్రమంలో అమరావతి రన్నర్స్ ప్రెసిడెంట్ రమేష్ రావి, సభ్యులు బసవేశ్వరరావు, జీవీ సత్యనారాయణ, నిషికాంత్, దండమూడి శ్రీనివాస్ తదితరులతో పాటు సీవైసీవో, డెకథ్లాన్ సైక్లింగ్ క్లబ్స్ సభ్యులు, సిటీ రన్నర్స్ పాల్గొన్నారు....





# క్రీడాకారులను ప్రోత్సహించటమే లక్ష్యం

(మొదటిపేజీ తరువాయి)

కలిగింది. సమగ్ర గ్రామీణాభివృద్ధితో పాటు గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించటమే లక్ష్యంగా కేశినేని ఫౌండేషన్ కృషి చేస్తోందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో ప్రతిభ గల క్రీడాకారులను వెలుగులోకి తీసుకువచ్చేందుకు కేశినేని ఫౌండేషన్ ద్వారా ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) ఏర్పాటు చేసిన వీరులపాడు మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్ ఆదివారం నందిగామ నియోజకవర్గం వీరులపాడు మండలం జమ్మవరం గ్రామంలో జిల్లా పరిషత్ స్కూల్ గ్రౌండ్ లో జరగనుంది. ఈ ఫైనల్ మ్యాచ్ లో 11 బుల్లెట్స్ జమ్మవరం టీమ్ వర్సెస్ కింగ్ ఆఫ్ బోడవాడ జమ్మవరం యూత్ జట్లు తలపడ్డాయి. ఈ ఫైనల్ మ్యాచ్ లో ఆరు వికెట్ల తేడాతో కింగ్స్ ఆఫ్ బోధవాడ జమ్మవరం యూత్ టీమ్ పై 11 బుల్లెట్స్ జమ్మవరం టీమ్ గెలిచింది. ముఖ్యఅతిథులుగా హాజరైన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య, కేశినేని ఫౌండేషన్ డైరెక్టర్ కేశినేని వెంకట్ విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు.వీరులపాడు మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్ లో టాస్ గెలిచి 11 బుల్లెట్స్ జమ్మవరం టీమ్ ఫీల్డింగ్ ఎంచుకుంది. బ్యాటింగ్ కి దిగిన కింగ్స్ ఆఫ్ బోధవాడ జమ్మవరం యూత్ 10 ఓవర్ల లో 6 వికెట్ల నష్టానికి 71 పరుగులు చేశారు. అనంతరం 72 పరుగుల లక్ష్యంతో బ్యాటింగ్ దిగిన 11 బుల్లెట్స్ జమ్మవరం టీమ్ 9.3 ఓవర్లకి 4 వికెట్లు కోల్పోయి విజయం సాధించింది.ఈ టోర్నమెంట్ విజేతగా నిలిచిన 11 బుల్లెట్స్ జమ్మవరం టీమ్ కి ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య, కేశినేని ఫౌండేషన్ డైరెక్టర్ కేశినేని వెంకట్ విన్నర్ ట్రోఫితో పాటు రూ.10,116ల నగదు పురస్కారం అందజేశారు. రన్నర్ జట్టు కింగ్స్ ఆఫ్ బోధవాడ జమ్మవరం యూత్ కి ట్రోపి తో పాటు రూ.7,116ల నగదు పురస్కారం అందజేశారు. ఇక 11 బుల్లెట్స్ జమ్మవరం టీమ్ కి చెందిన రవికాంత్ కి ఈ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డ్, కింగ్స్ ఆప్ బోధవాడ టీమ్ కి చెందిన రవితేజ కి మ్యాన్ ఆఫ్ ది సిరీస్ అవార్డ్, అదే టీమ్ కి చెందిన విజయ్ కి బెస్ట్ బౌలర్ అవార్డ్ లభించింది. వీరికి షీల్డ్ తో పాటు వెయ్యి రూపాయలు నగదు పురస్కారం అందజేశారు.గ్రామీణ ప్రాంతాల్లో ప్రతిభ గల క్రీడాకారులను వెలుగులోకి తీసుకురావాలనే లక్ష్యంతో కేశినేని ఫౌండేషన్ ద్వారా ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) ఏర్పాటు చేసిన వీరులపాడు మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ లో ఆడిన 20 క్రికెట్ జట్లకు కేశినేని ఫౌండేషన్ డైరెక్టర్ కేశినేని వెంకట్ ఒక్కొక్క టీమ్ కి ఒక క్రికెట్ కిట్ అందించారు.అనంతరం ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ ఈ టోర్నమెంట్ లో ఆడిన క్రికెట్ టీమ్స్ కి అభినందనలు తెలిపారు. కేశినేని ఫౌండేషన్ ద్వారా అందించిన క్రికెట్ కిట్స్ తో మరింతగా మరింత ప్రాక్టీస్ చేసి




విజయాలు అందుకోవాలని ఆకాంక్షించారు. విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు కావటం ఎన్టీఆర్ జిల్లా ప్రజల అదృష్టమన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు క్రీడాంధ్రప్రదేశ్ స్ఫూర్తితో ఎంపి కేశినేని శివనాథ్ ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంతంలో ఈ టోర్నమెంట్ ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. ఎన్టీఆర్ జిల్లా తో పాటు విజయవాడ రూరల్ మండలాల్లోని క్రికెట్ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు విజయవాడ ప్రీమియర్ లీగ్ ఏర్పాటు చేశారని, ఈ అవకాశాన్ని క్రీడాకారులు అందిపుచ్చుకుని వారి కెరియర్ లో ముందుకు వెళ్లాలని ఆకాంక్షించారు.కేశినేని ఫౌండేషన్ డైరెక్టర్ కేశినేని వెంకట్ మాట్లాడుతూ ఎంపీ కేశినేని శివనాథ్ సహకారంతో కేశినేని ఫౌండేషన్ ద్వారా వీరులపాడు మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించటం జరిగిందన్నారు. ఈ టోర్నమెంట్ లో ఆడేందుకు 20 టీమ్ లు నమోదు చేసుకున్నాయన్నారు. ఈ టోర్నమెంట్ కు సహకరించిన ఎమ్మెల్యే సౌమ్య కి కృతజ్ఞతలు తెలిపారు. కేశినేని ఫౌండేషన్ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు అండగా వుంటుందని, రాబోయే దసరా ఉత్సవాల సందర్భంగా సెప్టెంబర్ నెల నుంచి విజయవాడ ప్రీమియర్ లీగ్ నిర్వహించనున్నట్లు తెలిపారు. విపిఎల్ నుంచి ఏపీఎల్..ఏపీఎల్ నుంచి ఐపీఎల్ కు రాష్ట్రం నుంచి పంపించేందుకు ఏసీఏ అధ్యక్షుడు, ఎంపీ కేశినేని శివనాథ్ కృషి చేస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో వీరులపాడు మండల పార్టీ ప్రెసిడెంట్ కుంద్రుకుంట శ్రీనివాసరావు,ఎన్.ఐ.ఆర్.డి ఎన్టీఆర్ జిల్లా ప్రోగ్రామ్ కో ఆర్డినేటర్స్ జి.వి.నరసింహారావు, సొంగా సంజయ్ వర్మ, టి.ఎన్.ఎస్.ఎఫ్ ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి పి.చరణ్ సాయియాదవ్, జనసేన మండల పార్టీ అధ్యక్షుడు బేతపూడి జయరాజ్,నందిగామ నియోజకవర్గ పంచాయతీ చాంఫియన్స్ సునీల్, సురేష్, ప్రదీప్, రాము, హనుమంతురావు, శ్రీను,జగ్గయ్యపేట పంచాయతీ ఛాంపియన్స్ తో పాటు

# టాటా ర్యాలీస్ ఇండియా లిమిటెడ్ నుంచి డోడ్రియో





విజయవాడ మేజర్ న్యూస్ : డోడ్రియో ఉత్పత్తి మార్కెట్లోకి విడుదల సందర్భంగా భారతీయ అగ్రి ఇన్పుట్ల పరిశ్రమలో అగ్రగామిగా ఉన్న ర్యాలీస్ ఇండియా లిమిటెడ్, (టాటా ఎంటర్ ప్రైజస్) వరిలో పాముపొడ తెగులు నివారణకు డిడ్రోయో అనే కొత్త ఉత్పత్తిని ప్రారంభించినట్లు ప్రకటించింది. మార్కెట్లో శిలీంధ్ర నాశన విభాగంలో పేరుగాంచిన టాటా ర్యాలీస్ ఇండియా లిమిటెడ్ తన శిలీంధ్ర నాశన ఉత్పతులలో పాముపొడ వంటి తెగుళ్ళనుండి పంటను రక్షించే వ్యవసాయ పరిష్కారాన్ని ప్రవేశపెట్టడం తప్పనిసరి అని టాటా ర్యాలీస్ భావించింది. ర్యాలీస్ ఇండియా లిమిటెడ్ అందిన "గోప్ప భద్రత శక్తివంతమైన సాంకేతికతతో కూడిన డోడ్రియో మూడు రసాయనాల శక్తితో కూడు కున్నది. ర్యాలీస్ ఇండియా లిమిటెడ్ తరుపున ముఖ్య అతిథిగా విచ్చేసిన పి. రాజా, హెడ్, సౌత్– ఈస్ట్ సేల్స్ మాట్లాడుతూ కాంటాఫ్, కాంటాఫ్ ప్లస్ మొట్టమొదటిసారిగా ద్రవ రూపంలో మార్కెట్లోకి తీసుకొని రావటమనేది ర్యాలీస్తో సాధ్యమైనదని పేర్కొన్నారు. మార్కెట్లోకి వచ్చిన తరువాత ఈ ప్రొడక్ట్ ఒక ఊపు ఊపినది అని, ఈ పోటీ రంగంలో ఇప్పుడికి వేరే ప్రొడక్ట్స్ వచ్చిన కూడా రైతులు గుర్తుపెట్టుకొని మరీ కాంటాఫ్, కాంటాఫ్ ప్లస్ ని డీలర్స్ వద్ద అడుగుతున్నారంటే ఇది ఎవరగ్రీన్ ప్రొడక్ట్ అని, ఇది కేవలం ఒక ఉత్పాదన కాదు, ఒక వారసత్వం. ప్రతి తరం నమ్మకం అని గర్వము పేర్కొన్నారు. ర్యాలీస్ ఇండియా లిమిటెడ్ సౌత్– ఈస్ట్ మార్కెటింగ్ హెడ్ వై. రవికృష్ణ, మాట్లాడుతూ, "పొడ తెగులు నివారణకు మార్కెట్లో అనేక రసాయనాలు ఉన్నప్పటికీ డిడ్రోయో మిగిలిన వాటికి భిన్నమైనది. దీనిని వాడే పద్ధతి పరంగా, ఈ విభాగంలో ప్రత్యేక స్థానాన్ని పొందుతుంది" అని పేర్కొన్నారు.

# నేటి నుండి ప్రజలకు అందుబాటులో ఎమ్మెల్యే యార్లగడ్డ



గన్నవరం, ఆగస్టు 31, మేజర్ న్యూస్ : జ్వరం నుండి కోలుకున్న గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు సోమవారం నుండి ప్రజలకు అందుబాటులో ఉంటారని ఎమ్మెల్యే కార్యాలయం ఆదివారం ఒక ప్రకటనలో తెలిపింది. వారం రోజుల క్రితం టైఫాయిడ్ జ్వరం రావటంతో వైద్య చికిత్స పొందిన యార్లగడ్డ వైద్యుల సూచనల మేరకు ఇంటివద్ద విశ్రాంతి తీసుకున్నారు. జ్వరం నుంచి పూర్తిగా కోలుకోవడంతో సోమవారం నుండి ప్రజలకు అందుబాటులో ఉండటంతో పాటు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొంటారని ఎమ్మెల్యే కార్యాలయం ప్రతినిధులు తెలిపారు. కాగా తమ అభిమాన నాయకుడు అనారోగ్యం నుండి త్వరగా కోలుకోవాలని నియోజకవర్గంలోని పలు ఆలయాల్లో టిడిపి కార్యకర్తలు, అభిమానులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. తన ఆరోగ్యం కుదుటపడాలని పూజలు చేసిన ప్రతి ఒక్కరికి ఈ సందర్భంగా వెంకట్రావు కృతజ్ఞతలు తెలియజేశారు.

# మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖలో ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానం

ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, ఆగస్టు 31, మేజర్ న్యూస్: మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడుస్తున్న వన్ స్టాప్ సెంటర్ (విజయవాడ)లో సెంటర్ అడ్మినిస్ట్రేటర్ 1 పోస్ట్, సైకో సోషల్ కౌన్సెలర్ 1 పోస్ట్ భర్తీ చేసేందుకు గత ఏడాది అక్టోబర్ 16నసోటిఫికేషన్ ఇచ్చి ఇంటర్వ్యూలు నిర్వహించడం జరిగిందని.. అయితే ఇంటర్వ్యూలో ఎవరూ అర్హత సాధించనందున తిరిగి నోటిఫికేషన్ జారిచేసినట్లు జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ, సాధికారత అధికారి షేక్ రుక్సాన సుల్తానా బేగం తెలిపారు. కాంట్రాక్టు/ఔట్సోర్సింగ్ పద్ధతిపై పనిచేయుటకు స్థానిక అర్హులైన 18 నుండి 42 సంవత్సరాల వయస్సు గలిగిన మహిళా అభ్యర్థులు నుండి దరఖాస్తులు కోరుతున్నట్లు తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈడబ్ల్యూఎస్ మహిళలకు 5 సంవత్సరాలు, దివ్యాంగులకు 10 సంవత్సరాల గరిష్ట వయస్సు సడలింపు ఉంటుందన్నారు. సెప్టెంబర్ 9 వరకు ఆసక్తిగల స్థానిక మహిళా అభ్యర్థులు ntr.ap.gov.in నుండి దరఖాస్తులు డౌన్లోడ్ చేసుకొని.. పూర్తిచేసి, ధ్రువీకరణ పత్రాల నకళ్ళను గజిటెడ్ అధికారిచే అటెస్ట్ చేయించి.. ఆ దరఖాస్తులను జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ, సాధికారత అధికారిణి వారి కార్యాలయం, డోర్ నెంబర్ 31-4-29/ఏ, గద్దె పూర్ణచంద్రరావు వీధి, మారుతీనగర్ సెకండ్ లేన్, విజయవాడ కార్యాలయంలో అభ్యర్థులు స్వయంగా సమర్పించాలన్నారు.

# జరిగిన సంఘటనను వక్రీకరించి కులాలకు మతాలకు ముడి పెట్టడం చట్టరీత్యా నేరం

తోట్లవల్లూరు మేజర్ న్యూస్: తోట్లవల్లూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని యాకమూరు గ్రామంలో జరిగిన సంఘటనను వక్రీకరించి కులాలకు, మతాలకు ముడి పెట్టడం, వారిని రెచ్చగొట్టే విధంగా తప్పుడు ఫిర్యాదులు చేయడం హర్షణీయం కాదని పమిడిముక్కల సిఐ వై. చిట్టిబాబు పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన తోట్లవల్లూరు పోలీస్ స్టేషన్ లో విలేకరులకు సంఘటనకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. యాకమూరు గ్రామంలో ఈనెల 28వ తేదీ రాత్రి ఐదుగురు వ్యక్తులు మద్యం మత్తులో దాడి చేశారన్నారు. అడ్డువచ్చిన మహిళలను కూడా బట్టలు చించి వేసి దాడికి పాల్పడ్డారని తెలిపారు. వారిపై చట్ట ప్రకారం విచారణ జరిపి కేసు నమోదు చేశామన్నారు. దానిని కొంతమంది వక్రీకరించి కులాలు, మతాల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా తప్పుడు ఫిర్యాదులు చేస్తున్నారని పేర్కొన్నారు. పోలీసులు నిష్పక్షపాతంగా విచారణ జరిపి కేసు పూర్వపరాలు



వెల్లడిస్తారని తెలిపారు. కేసును తప్పుదోవ పట్టించే విధంగా కొంతమంది సోషల్ మీడియా వేదికగా ప్రవర్తిస్తున్నారని, పోలీస్ స్టేషన్ లో విచారణ జరుగుతున్న సమయంలో సోషల్ మీడియా వేదికగా అసభ్య పదజాలాలతో వ్యక్తిగత దూషణలతో కులాల మధ్య రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేసిన వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. సోషల్ మీడియా వేదికగా అసత్య ప్రచారాలను, విచారణ జరుగుతున్న సమయంలో సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారాలు చేయడం చట్టవిరుద్ధ నేరమని పేర్కొన్నారు. తప్పుడు వార్తలు, ద్వేషపూరిత ప్రచారాలు, లేదా అబద్ధపు కంటెంట్ను సోషల్ మీడియాలో పంచుకోవడం చట్టం ప్రకారం నేరమని, ఇలాంటి అబద్ధపు ప్రచారాలపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇటువంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. సోషల్ మీడియా నేరాలకు పాల్పడిన వారికి శిక్షలు ఉంటాయని, ఇవి జైలు శిక్ష, జరిమానా, లేదా రెండూ కావచ్చునని సిఐ చిట్టిబాబు తెలిపారు. కావున ఎవరైనా సంఘటన జరిగినప్పుడు అందుకు సంబంధించిన పూర్తి నిజాలను తెలుసుకున్న తర్వాతనే మాట్లాడాలని లేకుంటే శిక్షలకు గురయ్యే అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు.

# నేడు ప్రజా సమస్యల పరిష్కార వేదిక



విజయవాడ, ఆగస్టు 31, మేజర్ న్యూస్: సెప్టెంబర్ 1వ తేదీ సోమవారం కలెక్టరేట్ లోని పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టం) కార్యక్రమం ద్వారా ప్రజల నుండి వినతులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజా సమస్యల పరిష్కారానికి పీజీఆర్ఎస్ ద్వారా అర్జీల స్వీకరణ చేపట్టనున్నట్టు తెలిపారు. కలెక్టరేట్, డివిజన్, మునిసిపల్, మండల కేంద్రాల్లో సంబంధిత అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి అర్జీలు స్వీకరిస్తారన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు. అదేవిధంగా అర్జీదారులు తమ అర్జీలను Meekosam.ap.gov.in వెబ్సైట్లో నమోదు చేసుకోవచ్చని.. నమోదైన అర్జీల స్థితి, సంబంధిత సమాచారం తెలుసుకునేందుకు 1100 కి నేరుగా కాల్ చేయవచ్చన్నారు.

# సమాజంలో పేదరిక నిర్మూలన విద్యతోనే సాధ్యం



చల్లపల్లి మేజర్ న్యూస్ : సమాజంలో పేదరిక నిర్మూలన విద్యతోనే సాధ్యమని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. ఆదివారం చల్లపల్లి మండలం పురిటిగడ్డలో ఐవీఎం ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రతిభావంతులైన ఇంజినీరింగ్ విద్యార్థులకు లాప్ టాప్స్, యూనివర్సిటీ విద్యార్థులకు స్కాలర్ షిప్స్ పంపిణీ కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ విచ్చేసి మాట్లాడుతూ సర్వమతాలు దాతృత్వాన్ని ప్రోత్సహిస్తున్నాయని తెలిపారు. పొరుగువారికి సహాయపడమని ఏసుక్రీస్తు బోధిస్తున్నారని తెలిపారు. దివిసీమ ఉప్పెన అనంతరం తన తండ్రి మండలి వెంకట కృష్ణారావు చేపట్టిన దివిసీమ పునర్నిర్మాణ కార్యక్రమాల్లో ప్రపంచ దేశాల నుంచి వచ్చిన క్రైస్తవ సంస్థల సేవలు మరువలేనివి అన్నారు. వైద్య విద్య అభ్యసించినప్పటికీ విద్యతోనే పేదరిక నిర్మూలన సాధ్యం అని గ్రహించిన డాక్టర్ వేములపల్లి సురేష్ – రోజా దంపతులు గత 24 ఏళ్ల నుంచి సమాజానికి విస్తృత సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. అనాథ, పేద బాల బాలికలను ప్రోత్సహించి వారికి ఫీజులు చెల్లించి కార్పొరేట్ విద్య అందిస్తున్న తీరు స్ఫూర్తిదాయకం అన్నారు. నాణ్యమైన ప్రమాణాలతో కూడిన విద్యను అందిస్తూ పేద విద్యార్థుల జీవితాలను ఉన్నతంగా తీర్చిదిద్దుతున్న సురేష్ – రోజా దంపతులు ఆదర్శనీయులు అన్నారు. ప్రకృతి విపత్తులు కరోనా, వరదలు సంభవించినప్పుడు ఐవీఎం ట్రస్ట్ ద్వారా బాధితులకు సురేష్ – రోజా అండగా నిలిచిన తీరు మరువలేనిది అన్నారు. ఏపీఎస్ ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణ మాట్లాడుతూ ఐవీఎం ట్రస్ట్ ద్వారా ప్రతి ఏటా వందలాది మంది ప్రతిభ కలిగిన పేద విద్యార్థులకు ఆర్థిక సహాయం అందిస్తున్న ఐవీఎం సురేష్ ప్రశంసనీయులు అన్నారు. ఈ సందర్భంగా ఐవీఎం ట్రస్ట్ ద్వారా ఇంటర్, ఇంజినీరింగ్, మెడిసన్, డిప్లమో, ఎంబీఏ, ఎంసీఏ తదితర కోర్సులు చదువుతున్న వంద మంది పేద విద్యార్థులకు రూ.40లక్షలు స్కాలర్ షిప్ అందచేశారు. ప్రైవేట్ పాఠశాలల్లో చదువుకుంటున్న 175 మంది ప్రతిభ కలిగిన పేద విద్యార్థులకు రూ.ఇరవై లక్షలు స్కాలర్ షిప్ అందచేశారు. 15మంది ఇంజినీరింగ్ విద్యార్థులకు రూ.ఏడు లక్షలతో లాప్ టాప్స్ బహుకరించారు. ఈ సందర్భంగా అతిథులను సురేష్ – రోజా దంపతులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఐవీఎం ప్రతినిధులు వేములపల్లి విజయమ్మ, వేములపల్లి స్విటిన్ రాస్, వేములపల్లి సోఫీ, టీడీపీ మండల అధ్యక్షులు, వైస్ ఎంపీపీ మోర్ల రాంబాబు, స్వచ్ఛ ఏపీ మిషన్ రాష్ట్ర డైరెక్టర్ బోలెం నాగమణి, ఏఎంసీ చైర్మన్ తోట కనకదుర్గ, చల్లపల్లి ఉప సర్పంచ్ ముమ్మనేని రాజకుమార్ (నానీ), టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి యార్లగడ్డ శ్రీనివాసరావు, డాక్టర్ జయప్రసాద్, ఫణి, సిఐ కే.ఈశ్వరరావు, ఎస్ఐ పి.ఎస్.వి సుబ్రహ్మణ్యం, పీఏసీఎస్ చైర్మన్ గుత్తికొండ వంశీకృష్ణ, మాజీ చైర్మన్ హనుమానుల బెనర్జీ, విశ్రాంత డీఎస్పీ కే.హరి రాజేంద్రబాబు పాల్గొన్నారు.



# నేడు ప్రజా సమస్యల పరిష్కార వేదిక



మచిలీపట్నం మేజర్ న్యూస్ : సెప్టెంబర్ 1వ తేదీ సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఉదయం 10:30 గంటల నుండి ప్రజా సమస్యల పరిష్కార వేదిక –మీకోసం (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమం నిర్వహించి ప్రజల నుండి అర్జీలు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.ప్రజలకు పాలనను మరింత చేరువ చేయడానికి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను మండల, మున్సిపల్ స్థాయిలకు ప్రభుత్వం వికేంద్రీకరించినట్లు కలెక్టర్ తెలిపారు.ఇందులో భాగంగానే జిల్లా కేంద్రంతో పాటు అన్ని డివిజన్, మండల కేంద్రాల్లో, మునిసిపల్ కార్యాలయాల్లో కూడా ప్రజా సమస్యల పరిష్కార వేదిక– మీకోసం కార్యక్రమం జరుగుతుందని జిల్లా కలెక్టర్ వివరించారు. అర్జీదారులు ఈ విషయాన్ని గమనించి తమ ఫిర్యాదులను సమీపంలోని మండల కార్యాలయాలు లేదా మున్సిపల్ కార్యాలయాలలో అందజేయవచ్చున్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక – మీకోసం కాల్ సెంటర్ నంబర్ 1100 కు ప్రజలు ఎవరైనా సరే కాల్ చేసి అర్జీ నమోదు చేసుకోవడంతోపాటు వారి అర్జీ స్థితిని తెలుసుకోవచ్చున్నారు. అలాగే అర్జీదారులు %Meekosam.ap.gov.in వెబ్ సైట్ లో వారి అర్జీలు నమోదు చేసుకోవచ్చున్నారు. కావున ప్రజలు ఈ విషయాన్ని గమనించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవలసినదిగా జిల్లా కలెక్టర్ కోరారు.

## సీఎం చంద్రబాబును కలిసిన విక్కుర్తి



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును దివిసీమ కు చెందిన పారిశ్రామికవేత్త విక్కుర్తి వెంకట శ్రీనివాసరావు కలిసి అభినందనలు తెలిపారు. శనివారం కుప్పం ని యోజకవర్గంలో హంద్రీనీవా కాలువల విస్తరణ పనుల నేపథ్యంలో కృష్ణమ్మ కు జల హారతి కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. కార్యక్రమంలో పాల్గొనడానికి వచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబును విక్కుర్తి శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా కలిసి అభినందించారు. మంచినీటి, సాగునీటి విలువ తెలిసిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని హంద్రీనీవా కాలువల విస్తరణ పనుల ద్వారా కుప్పం నియోజకవర్గంలో చివరి భూముల వరకు కృష్ణా జలాలు అందజేయటం అభినందనీయమన్నారు. తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి నియామకం పట్ల మల్లగుల్లాలు పడుతున్న తరుణంలో విక్కుర్తి సీఎంను కలవడం చర్చనీయాంశగా మారింది.

## ఎదురుమొండి - గొల్లమంద రోడ్డుకు త్వరలో శంకుస్థాపన

### త్వరలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ వచ్చే తేదీ ఖరారు



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** నాగాయలంక మండలం ఎదురుమొండి – గొల్లమంద వయా బ్రహ్మయ్యగారి మూల రహదారి నిర్మాణానికి త్వరలో శంకుస్థాపన జరుగుతుందని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ తెలిపారు. ఆదివారం అవనిగడ్డలోని తమ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ రహదారికి శంకుస్థాపన చేయడానికి ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ అంగీకరించినట్లు తెలిపారు. పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో ఆసియా ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్మెంట్ బ్యాంక్ నిధులు రూ.13కోట్ల 88 లక్షలతో నిర్మించ తలపెట్టిన ఈ రోడ్డు టెండర్ ప్రక్రియ ముగిసినట్లు తెలిపారు. త్వరలో శంకుస్థాపన తేదీ ఖరారు చేస్తారని పేర్కొన్నారు. ఎదురుమొండి – గొల్లమంద వయా బ్రహ్మయ్య మూల రోడ్డు కోతకు గురి కావడం, ప్రజలకు రహదారి సౌకర్యం లేక ఇబ్బంది పడుతున్న విషయాన్ని వారి దృష్టికి తీసుకెళ్లిన వెంటనే డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ స్పందించి ప్రత్యేక శ్రద్ధ తీసుకుని నిధులు మంజూరు చేయించారని బుద్ధప్రసాద్ తెలిపారు. అవనిగడ్డ నియోజకవర్గంలో అధ్వాన్న స్థితిలో ఉన్న రహదారుల గురించి, అటవి శాఖ సమస్యల గురించి వారి దృష్టికి తీసుకెళ్ళినట్లు వివరించారు. ఆయా సమస్యల పరిష్కారానికి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అధికారులకు తగిన ఆదేశాలిచ్చారని తెలిపారు.

## భారీ అన్నసంతర్పణ



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** స్థానిక మూడో వార్డు లోని గుర్రపు చెరువు దగ్గర ఏర్పాటుచేసిన వినాయక చవితి పందిరి వద్ద ఆదివారం భారీ అన్న సమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. విగ్రహ దాత బచ్చు సుబ్ర మణ్యం, కమిటీ నిర్వాహకులు వార్డు సభ్యులు అడపా వెంకటేశ్వరరావు, కొమ్మినేని ఉమా మహేశ్వరరావు ల పర్యవేక్షణలో వేలాది మంది భక్తులు తరలివచ్చి స్వామివారి అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. అవనిగడ్డ ఎస్సై కే శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాల స్వీకరించారు.

## వరసిద్ధి వినాయకుని సన్నిధిలో అన్న సమారాధన



**కోడూరు మేజర్ న్యూస్ :** కోడూరు మండలం హంసలా దీవి నిమర్జనానికి సిద్ధంగా వున్న హంసల దీవి గణపతి దేవుని పందిరిలో పూజలు నిర్వహించి ఈరోజు అన్న సమారాధన కార్యక్రమం లో పాల్గొని ఆ దేవుని కరుణాకటాక్షాలు అందరిపై ఉండాలని కోరుకొంటున్న ఉల్లిపాలెం నీటి సంఘ అధ్యక్షులు ఇజ్జినేని శివాజీ, మాజీ వైస్ డీసీ కాగితరామారావు, పూతబోయిన సీతారత్న సాయిబాబు, చేబోయిన సుధాకర్, తమ్ము పోతురాజు, చెన్ను వెంకటేశ్వరరావు, సైకం నాగరాజు, కోలా మాధవరావు, కోలా గోపి తదితరులు

# లబ్ధిదారులకు విప్ సౌమ్య సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ





**నందిగామ, ఆగస్టు 31, మేజర్ న్యూస్:** పట్టణంలోని ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య కార్యాలయంలో ఆదివారం నాడు సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.నియోజకవర్గానికి చెందిన పలువురు లబ్ధిదారులకు సీఎం సహాయనిధి నుంచి మంజూరు కాబడిన చెక్కులను ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య స్వయంగా అందజేశారు.ఈ సందర్భంగా మాట్లాడిన తంగిరాల సౌమ్య కూటమి ప్రభుత్వం ప్రజలకు అండగా నిలుస్తోందని, ముఖ్యంగా ఆపదలో ఉన్న కుటుంబాలకు సీఎం సహాయనిధి రూపంలో అందిస్తున్న సహాయం ఎంతో మంది జీవితాలకు మేలు చేస్తోందని అన్నారు. ప్రజలకు ఎలాంటి సమస్య వచ్చినా ప్రభుత్వం వారి వెన్నంటి నిలబడి తోడ్పాటు అందిస్తుందనే నమ్మకం కలుగుతోందని ఆమె పేర్కొన్నారు.ప్రజల అవసరాలను గుర్తించి, నేరుగా సహాయం అందించడం కూటమి ప్రభుత్వ ప్రత్యేకత అని ఆమె వివరించారు. సీఎం సహాయనిధి వల్ల పేదలు, మధ్యతరగతి కుటుంబాలు, ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారు కొత్త ఆశతో ముందుకు సాగ గలుగుతున్నారని ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు సీఎం సహాయనిధి ద్వారా అందుతున్న సహాయానికి కృతజ్ఞతలు తెలుపుతూ, ఈ సహకారం తమ జీవితంలో కొత్త వెలుగులు నింపిందని పేర్కొన్నారు. మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి, కూటమి నేతలు తదితరులు పాల్గొన్నారు.



## పవన్ కళ్యాణ్ జన్మదిన పురస్కారాలలో భాగంగా రక్తదాన శిబిరం

**నందిగామ, ఆగస్టు 31, మేజర్ న్యూస్:** రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన పురస్కారాలలో భాగంగా నందిగామ పట్టణం క్లాత్ మర్చంట్ హాల్లో ఆదివారం నాడు ఏర్పాటుచేసిన మెగా రక్తదాన శిబిరాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ శిబిరాన్ని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య లాంఛనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రక్తదానం మహత్తరమైన దానం అని, ఒక బిందువైన రక్తం అనేక ప్రాణాలను రక్షించే శక్తి కలిగి ఉందని గుర్తు చేశారు. పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా సమాజానికి ఉపయోగపడే విధంగా ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని ఆమె పేర్కొన్నారు. రక్తదానం చేయడానికి ముందుకు వచ్చిన యువత, సేవాసంస్థల ప్రతినిధులకు ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు.రక్తదానంలో పాల్గొన్న యువకులు, మహిళలు సమాజంలో మానవత్వం నిలబెట్టే పథంలో పవన్ కళ్యాణ్ ఆలోచనలకు అనుగుణంగా ముందుకు సాగుతున్నారని ఆమె ప్రశంసించారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి, కూటమి నేతలు, స్థానిక ప్రజాప్రతినిధులు, వైద్య సిబ్బంది, సేవా సంస్థల ప్రతినిధులు, పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

## పాడైన సర్వీస్ రోడ్డులను మరమ్మతులు చేయండి



**జగ్గయ్యపేట, ఆగస్టు 31, మేజర్ న్యూస్ :** జగ్గయ్యపేట మండలం పరిధిలో నేషనల్ హైవే 65 వెంబడి పాడైన సర్వీస్ రోడ్డులను వెంటనే మరమ్మతులు చేయాలని సిపిఐ పార్టీ పట్టణ కార్యదర్శి జూనెబోయిన శ్రీనివాసరావు అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేషనల్ హైవే వారు వాహనాల వద్ద మెయింటెనెన్స్ కోసం వాహనదారుల వద్ద నుండి టోల్ రుసుము వసూలు చేయడానికి ఉన్న శ్రద్ధ సర్వీస్ రోడ్లను మరమ్మతులు చేయడం లేదనిఆయన ఆరోపించారు. మండలంలో భక్తుల సౌకర్యార్థం తిరు మలగిరి సర్వీస్ రోడ్డు, సత్యనారాయణపురం నుండి షేర్ మహమ్మద్ పేట రైతుల కోసం ఏర్పాటు చేసిన సర్వీస్ రోడ్డు పూర్తిగా ధ్వంసం అయిందని,దీని వల్ల వాహనదారులు అవస్థలు పడుతున్నారని,వెంటనే మరమ్మతులు చేయకపోతే ప్రజా పక్షాన ఆందోళన చేస్తామని ఆయన అన్నారు.

## ఈ నెల 2న పామర్రు లో మెగా రక్తదాన శిబిరం

**పామర్రు మేజర్ న్యూస్ :** జనసేన పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రివర్యులు కొణిదల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలలో భాగంగా సెప్టెంబర్ 2వ తేదీన మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేసినట్లు ఆ పార్టీ పామర్రు నియోజకవర్గ ఇంచార్జ తాడిశెట్టి నరేష్ తెలిపారు. పామర్రు గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో 2వ తేదీ ఉదయం 9 గంటలకు ఈ శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నామన్నారు. కావున పెద్ద సంఖ్యలో ఈ శిబిరంలో పాల్గొని రక్తదానం చేయవలసిందిగా ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. రక్తదానం చేసేందుకు ఆసక్తి కలిగిన వారు కూనపరెడ్డి సుబ్బారావు – 9705555849, కొప్పురాతి శ్రీకాంత్ – 9652608876 లను ఆయా ఫోన్ నెంబర్లలో సంప్రదించవలసిందిగా నరేష్ కోరారు.

# ఎస్సీ, ఎస్టీల సంక్షేమానికి మరిన్ని చట్టాలు రూపొందించాలి

### జాతీయస్థాయి ఎస్సీ ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్మన్ సమావేశంలో ఎమ్మెల్యే కుమార్ రాజా





**పామర్రు మేజర్ న్యూస్ :** ఎస్సీ, ఎస్టీలపై జరుగుతున్న దాడులు అరికట్టేందుకు, వారి సంక్షేమానికి అవసరమైన పథకాల అందజేసేందుకు మరిన్ని చట్టాలు రూపొందించాల్సిన అవసరం ఉందని పామర్రు శాసనసభ్యులు కుమార్ రాజా పేర్కొన్నారు ఒరిస్సా రాష్ట్రంలోని రాష్ట్ర రాజధాని భువనేశ్వర్ లో జరుగుతున్న అఖిలభారత ఎస్సీ ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్మన్ ల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. రెండు రోజులపాటు జరిగిన ఈ సమావేశంలో కుమార్ రాజా కూడా తన అభిప్రాయాలను వెల్లడించారు. స్వాతంత్ర్యం వచ్చి దాదాపు 80 సంవత్సరాలు కావస్తున్నా నేటికీ అణగారిన వర్గాలు వెనుకబడే ఉన్నాయనే విషయాన్ని ప్రతి ఒక్కరు గమనించాల్సిన అవసరం ఉందన్నారు. వెనుక బడిన వర్గాలకు విద్య, వైద్యం, ఉపాధి, నైపుణ్యాభివృద్ధి, సామాజిక న్యాయం లను అందించేందుకు ప్రత్యేక చట్ట సవరణ చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. స్థానిక సమస్యలను జాతీయస్థాయి వేదికలపై చర్చించడం ద్వారా ప్రభుత్వం అందిస్తున్న పథకాలపై పారదర్శకత ఏర్పడుతుందన్నారు. ఎస్సీ, ఎస్టీల సంక్షేమాలపై వివిధ రాష్ట్రాలలో అమలవుతున్న పథకాల వివరాలను, అక్కడి స్థితిగతులను ఈ సమావేశం ద్వారా తెలుసుకునే అవకాశం కలగడం తన అదృష్టంగా భావిస్తున్నానన్నారు. ఆంధ్రప్రదేశ్ లో ఇటీవల నిర్వహించిన డీఎస్సీ ద్వారా నిరుద్యోగ యువత ఉద్యోగ అవకాశాలు పొందగా, ఎస్సీ వర్గీకరణ ద్వారా పలువురు ఉద్యోగ అవకాశాలను పొందారని ఈ సందర్భంగా కుమార్ రాజా పేర్కొన్నారు. భువనేశ్వర్లోని లోక్ సేవా భవన్ రాష్ట్ర కన్వెన్షన్ సెంటర్లో జరిగిన ఈ సమావేశాలకు లోక్ సభ స్పీకర్ ఓమ్ బిర్లా, ఒడిశా రాష్ట్ర ముఖ్యమంత్రి మోహన్ చరణ్ మాఝీ, కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తదితరులతోపాటు దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన ఎస్సీ, ఎస్టీ సంక్షేమ అభివృద్ధి కమిటీల చైర్మన్ లు పాల్గొన్నారు.

# ఉత్తమ సమాజం కోసం సాహిత్య ప్రక్రియ ఉపయోగపడాలి




మచిలీపట్నం మేజర్ న్యూస్ : మచిలీపట్నం సాహితీ మిత్రులు సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి డాక్టర్ శోభా స్మారక కవితల పోటీ విద్యార్థుల బహుమతి ప్రదానోత్సవం ఆదివారం మచిలీపట్నం మహతి కళావేదికలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మచిలీపట్నం సాహితి మిత్రులు అధ్యక్షులు లంకి శెట్టి బాలాజీ అధ్యక్షత వహించారు. సాహితీ మిత్రులు వ్యవస్థాపక అధ్యక్షులు ఆంధ్ర జాతీయ కళాశాల బీఈడీ కళాశాల మాజీ ప్రిన్సిపాల్ రావి రంగారావు మాట్లాడుతూ మంచిని వెలుగు తీయడానికి సాహిత్య ప్రక్రియ ఉపయోగించుకోవాలని అన్నారు. అవినీతిని లంచగొండులను సమాజ వ్యతిరేక శక్తులను వెలుగుత్తుతూ సాహిత్య ప్రక్రియ ఉండాలని అన్నారు. 40 సంవత్సరాల క్రితం మచిలీపట్నంలో స్థాపించిన సాహిత్య మిత్రులు సంస్థ ఎన్నో కార్యక్రమాలు నిర్వహించి రాష్ట్రంలో గుర్తింపు పొందిందని అన్నారు. సాహితి మిత్రులారా ప్రచురించిన మచిలీపట్నం చరిత్ర, వెయ్యినూటపదహార్ల కవితల పుస్తకులు రాష్ట్ర వ్యాప్తంగా గుర్తింపు పొందిందని అన్నారు. ఎందరో కళాకారులను సాహిత్య మిత్రులను అందించిన పుణ్యభూమి మచిలీపట్నం అని అన్నారు. మచిలీపట్నం ఆర్టీసీ డిపో మేనేజర్ టీ. పెద్దిరాజు మాట్లాడుతూ సాహిత్య ప్రక్రియలో యువ కవులు ముందుకు రావాలని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా డాక్టర్ శోభా స్మారక కవితలు పోటీ నిర్వహించి మచిలీపట్నంలో బహుమతి ప్రధానం జరపటం ఆనందదాయకమని అన్నారు. ఎందరో కవులను కళాకారులను సాహిత్య మిత్రులను సమాజానికి అందించిన సాహితీ మిత్రులందరికీ సంస్థ సేవలు మరువలేని అని అన్నారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చీఫ్ మేనేజర్ భగత్ కుమార్ మాట్లాడుతూ కవులను కళాకారులను ప్రోత్సహించడం స్వాగతించదగిన విషయమని అన్నారు. సాహిత్య ప్రక్రియ ద్వారా తెలుగు భాష ఔనత్యాన్ని మరింత పెంచడానికి పనికొస్తుందని అన్నారు. సంస్థ కార్యదర్శి మేడిశెట్టి యోగేశ్వరరావు స్వాగతం పలికారు.సంస్థ అధ్యక్షులు లంకిశెట్టి బాలాజీ మాట్లాడుతూ సాహితీ మిత్రులు పూర్వ కార్యదర్శి వారణాసి సూర్యకుమారి కుమార్తె దివంగత డాక్టర్ శోభ స్మారక కవితల పోటీ నిర్వహణలో విజేతలుగా కాకినాడకు చెందిన డి నాగజ్యోతి శేఖర్, గుంటూరుకు చెందిన సూర్యదేవర రవికుమార్, హైదరాబాద్ కి చెందిన ఎం. లహరి అనకాపల్లికి చెందిన కోరాడ అప్పలరాజు నెల్లూరుకు చెందిన గండికోట సుధీర్ కుమార్, విజేతలుగా నిలిచారని తెలియజేశారు. వారికి నగదు బహుమతులను అందజేశారు. 80 సంవత్సరాలు వయసులో సాహిత్యం మీద అభిమానంతో వారణాసి సూర్యకుమారి ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం ఆదర్శప్రాయమని బాలాజీ అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వారణాసి శైలజ,భవిష్య, తెలుగు భాష సమైక్య సంస్థ కార్యదర్శి అప్పినీడి పోతురాజు, విశ్రాంత డిప్యూటీ కలెక్టర్ మహమ్మద్ సిలార్, అన్నపూర్ణ వృద్ధాశ్రమం నిర్వాహకురాలు కరెడ్ల సుశీల పలువురు కవులు పాల్గొన్నారు.

# చదువుల తల్లికి అభినందనలు

మచిలీపట్నం మేజర్ న్యూస్ : మలకాపట్నం పీ కే యం కాలనీ వాస్తవ్యులు కుంపటి ప్రసాద్ (న్యాయవాది ) అమ్మాజీ దంపతుల ప్రథమ పుత్రిక కుంపటి అక్షయ మౌళి ఈ విద్యా సంవత్సరం నీట్ లో ఎం బి బి ఎస్ సీటు సాధించిన సందర్భంగా మలకాపట్నం అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో స్థానిక మలకాపట్నం రియల్ ఎస్టేట్ కార్యాలయంలో సీనయ్య మాస్టర్ ఆధ్వర్యంలో చదువుల తల్లికి అభినందన సభ ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి 19వ డివిజన్ కార్పొరేటర్ దేవరపల్లి అనిత ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. విశ్రాంతి యూనియన్ బ్యాంకు అధికారి కొడాలి అజయ్ కుమార్,బీడెల్లి, కుమార్. పెనుమచ్చ మధు.బందారు నాని. కొడాలి యోహాన్, కొడాలి సుదీర్.మట్టా జయప్రకాష్. పాస్టర్ దేవపాలన టిడిపి సీనియర్ నాయకులు చిట్టూరి యువరాజు. కొల్లూరి లలిత రాజ్..ఎమ్మార్పీఎస్ బందరు అధ్యక్షులు జూనపూడి గణేష్ ఎం ఈ ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు జుజ్జవరపు అనిల్ కుమార్ బాల సాయి కళాశాల లెక్చర్ సురేష్, బందెల థామస్ డేవిడ్ నోబెల్ పులివర్తి సుధాకర్, తదితరులు పాల్గొని అక్షయ మౌళిని అభినందించారు. దేవరపల్లి అనిత మాట్లాడుతూ కుంపటి అక్షయ మౌళి ఎంతో మందికి స్ఫూర్తిగా నిలిచారు పట్టుదలతో తను అనుకున్న ఎంబిబిఎస్




సీట్ సాధించిన మౌళికి నా అభినందనలు తెలియజేస్తున్నాను అన్నారు. ఇదే స్ఫూర్తితో నా కుమార్తెను కూడా నీటిలో ఎంబిబిఎస్ సీట్ పొందడానికి ప్రయత్నం చేస్తానని తెలియజేసినారు.డాక్టర్ బందెల థామస్ మాట్లాడుతూ మనలాంటి మధ్యతరగతి పిల్లలకు అక్షయ మౌళి స్ఫూర్తిదాయక అని తెలిపారు. అనంతరం అక్షయ మౌళిని దుశ్శాలువాతో పుష్పగుచ్ఛములతో సత్కరించారు.అక్షయ మౌళి చదువులో, అభివృద్ధి కమిటీ ఎప్పుడూ అండగా ఉంటదని తెలియజేసినారు ఎలాంటి ఆర్థిక సహకారం కావాలన్నా అభివృద్ధి కమిటీ అందుబాటులో ఉంటదని తెలిపారు.

# పదవీ విరమణ తర్వాత కూడా సేవలు అందించాలి

## గణిత మాంత్రికుడి పదవీ విరమణ.

## రాష్ట్ర తెలుగు దేశం పార్టీ కార్య నిర్వాహక కార్యదర్శి కొనకళ్ళ జగన్నాధరావు

మచిలీపట్నం మేజర్ న్యూస్ : పదవీ విరమణ అనంతరం కూడా సేవలు అందించే వాడే నిజమైన ఉపాధ్యాయుడని ముఖ్యంగా గణిత ఉపాధ్యాయులు విద్యార్థులను అత్యున్నత ప్రతిభగల విద్యార్థులుగా తీర్చిదిద్దాలని, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహ కార్యదర్శి కొనకళ్ళ జగన్నాధరావు (బుల్లయ్య) అన్నారు. ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదని, అలాంటి వృత్తిలో జార్జ్ కారనేషన్ ప్రాథమిక, ఉన్నత పాఠశాలల యందు ఉపాధ్యాయుడుగా, ప్రధానోపాధ్యాయునిగా పనిచేసి, 2010 సంవత్సరంలో ఉత్తమ ఉపాధ్యాయునిగా, 2023వ సంవత్సరంలో జిల్లా ఉత్తమ ప్రధానోపాధ్యాయుని గా విశిష్ట సేవలందించి, అనేకమంది ప్రశంసలు పొంది, వేల మంది విద్యార్థులకు గణితం అంటే భయాన్ని పోగొట్టిన అపర చాణి క్యుడు, విశిష్ట మేధావి రెండు చింతల వెంకటరమణ పదవీ విరమణ కార్యక్రమంలో ఆదివారం సిరీ కళ్యాణ మండపంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ పిల్లలకు అర్థమయ్యే రీతి లో తనదైన శైలి లో, పాఠ్య బోధన చేసి, ఎందరో ఉత్తమ విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దిన రమణ మాస్టారు పదవీ విరమణ చేస్తున్నారంటే, కించిత్ బాధ కలిగినా, పదవీ విరమణ అనంతరం కూడా వారి సేవలను ఇలాగే కొనసాగించా లని కోరుతున్నానని అన్నారు. ముఖ్య అతిథి మాజీ మున్సిపల్ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాదు మాట్లాడుతూ తన గురువుగారైన రమణ మాస్టారు ఎందరో ప్రతిభావంతులైన విద్యార్థినీ విద్యార్థులను, తీర్చిదిద్దిన రూపశిల్పి అన్నారు.మరో ఆత్మీయ అతిథి, ఎన్టీఆర్ జిల్లా విద్యాశాఖ అధికారి యు వి సుబ్బారావు మాట్లాడుతూ ఎంతో ప్రతిభ కలిగిన ఉత్తమ ప్రధానోపాధ్యాయుడు, అందరి మన్ననలు పొందిన వాడు, అందరివాడు, వెంకటరమణ మాస్టారు కేవలం ఉన్నత పాఠశాల విద్యార్థులకు మాత్రమే కాక, నగరంలో ఇంటర్మీడియట్ విద్యార్థులకు కూడా గణితంలో



సులభరీతిలో మెలకువలు నేర్పిన అపర మేధావి అని అన్నారు. పూర్వ విద్యార్థుల సహకారంతో జార్జ్ కా రనేషన్ ఉన్నత పాఠశాల అభివృద్ధికి కృషిసల్పిన అపర భగీరథుడని అన్నారు. పదవీ విరమణ చెందిన ఉపాధ్యాయుల పదవీ విరమణ సన్మానం కార్యక్రమానికి, తాము హాజరు కావడం, ఉపాధ్యాయులను గౌరవించుకున్నట్లే అన్నారు. గతంలో ఇక్కడ డి వై ఈవోగా పనిచేయడం వల్ల కృష్ణాజిల్లాతో తనకు విద్యాశాఖలో సన్నిహిత సంబంధాలు ఉన్నాయని అన్నారు.ప్రముఖ ఆడిటర్ కేతవరపు శివరాంకుమార్ మాట్లాడుతూ పాఠశాలే ఇల్లుగా, విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దిన రమణ మాస్టారు విశిష్ట సేవలు పదవీ విరమణ అనంతరం కూడా అందించాలని కోరారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. వెంకట రమణ మాస్టారు దంపతులను, దుస్సాలువాతో పూలదండలతో, తోటి ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాలు, విద్యార్థినీ విద్యార్థులు, పూర్వ విద్యార్థులు, ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర సీనియర్ నాయకులు గొర్రెపాటి గోపిచందు, బ్రాహ్మణ సంఘ నాయకులు పి. వి. ఫణి కుమార్, జార్జ్ కారనేషన్ ఉన్నత పాఠశాల కార్యదర్శి జయప్రకాష్, అధ్యక్షురాలు చిత్రపు సీతాదేవి, ఎంఈఓ 2 గురు ప్రసాద రావు, ఏపీటీఎఫ్ గౌరవ అధ్యక్షులు నడకుదుటి రామబ్రహ్మం, రిటైర్డ్ లెక్చరర్ ఏ ఆర్ కె మూర్తి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు చిత్రపు తిరుమల తదితరులు పాల్గొన్నారు.

## వినాయక చవితి సందర్భంగా ఏర్పాటు చేసిన అన్న సమారాధన కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీలు



మచిలీపట్నం మేజర్ న్యూస్ : వినాయక చవితి పండుగను పురస్కరించుకొని ఆదివారం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్న సమారాధన కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ వి.వి నాయుడు, ఎ ఆర్ అడిషనల్ ఎస్పీ బి. సత్యనారాయణ పాల్గొన్నారు.ఈ అన్నదాన కార్యక్రమానికి వచ్చిన పోలీస్ సిబ్బందికి,వారి కుటుంబ సభ్యులకు,స్థానిక ప్రజలకు స్వయంగా అడిషనల్ ఎస్పీలు,బందరు డీఎస్పీ సిహెచ్ రాజా, ఏ ఆర్ డి.ఎస్.పి. వెంకటేశ్వరరావు ఇతర పోలీసు అధికారులు స్వయంగా వడ్డించి వారితో సరదాగా కొంత సమయం గడిపారు. అన్నం పరబ్రహ్మ స్వరూపం అని అన్ని దానాలలో కెల్ల అన్నదానమునకు అధిక ప్రాధాన్యత కలిగి ఉన్నదని, ఆకలితో ఉన్న వారికి కొంచెం ఆహారం పెడితే కలిగే ఆనందం మాటల్లో చెప్పలేనిది అని అన్నారు. ఎదుటి మనిషికి ధన రూపంలో ఎంత సహాయం చేసిన సంతృప్తి ఉండదు. అదే ఒక మనిషికి భోజన సదుపాయాన్ని కలగచేస్తే కలిగే ఆత్మసంతృప్తి వేరని తెలియ చేసినారు. ఈ అన్నదాన కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో సంతోషాన్నిచ్చిందని అడిషనల్ ఎస్పీలు తెలిపారు.

## బొద్దపాడులో ఉచిత క్యాన్సర్ వ్యాధి నిర్ధారణ పరీక్షలు



తోట్లవల్లూరు మేజర్ న్యూస్ : మండల పరిధిలోని బొద్దపాడు గ్రామ సచివాలయం వద్ద ఆంధ్ర ప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్ కార్యదర్శి, గ్రామ సర్పంచ్ మూడే శివశంకర్ ఆధ్వర్యంలో ఉచిత క్యాన్సర్ వ్యాధి నిర్ధారణ శిబిరం నిర్వహించారు. విజయవాడ హెచ్ సిజి క్యాన్సర్ సెంటర్ కు చెందిన వైద్య సిబ్బంది ఈ శిబిరంలో పాల్గొని వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా 25 మందికి పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ లలిత పార్వతి, రమణి, షేక్ ఆసిఫ్, గ్రామపంచాయతీ కార్యదర్శి రమాదేవి, గ్రామ సచివాలయం సిబ్బంది, పంచాయతీ సిబ్బంది, పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

## భూషణగుళ్లలో వినాయకుని దర్శించుకున్న టిడిపి నాయకులు



పెదపారుపూడి మేజర్ న్యూస్ : మండల పరిధిలోని భూషణగుళ్ళ గ్రామంలో వీరమ్మ తల్లి గుడి సెంటర్ వద్ద ఏర్పాటుచేసిన భారీ గణేష్ విగ్రహాన్ని తెలుగుదేశం నాయకులు దర్శించి, పూజలు నిర్వహించారు. రామ అండ్ గణేష్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 6.5 అడుగుల గణపతిని గ్రామ ప్రజలు, కమిటీ సభ్యులతో కలిసి పార్టీ నాయకులు దర్శించుకున్నారు. తెలుగుదేశం పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు కొల్లి రమణ కుమార్, పామర్రు నియోజకవర్గ ఐటీడీపీ ప్రధాన కార్యదర్శి సంపంగి శ్రీకాంత్, గోగం రామారావు తదితరులు గణేష్ ను దర్శించుకున్న వారిలో ఉన్నారు. అనంతరం జరిగిన గణేష్ నిమజ్జన ఊరేగింపు కార్యక్రమంలో కూడా వీరు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్‌ను పరామర్శించిన టిడిపి నేతలు



ఎ.కొండూరు, మేజర్ న్యూస్: మండలంలోని కుమ్మరి కుంట్ల గ్రామ మాజీ సర్పంచ్ చందు నాయక్ ను టిడిపి నేతలు పరామర్శించారు. ఎన్నారై హాస్పటల్ లో చికిత్స పొందుతున్న మాజీ సర్పంచ్ ను మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు భరోతు పీక్యా నాయక్, మాజీ ఏఎంసీ చైర్మన్ అలవాల రమేష్ రెడ్డి,చీమలపాడు సహకార బ్యాంకు చైర్మన్ బెజవాడ శంకర్, ఎన్టీఆర్ జిల్లా ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి భీమా నాయక్ పరామర్శించారు.



## గణనాథుని ఆశీస్సులతో..
# ప్రజాసంక్షేమం అభివృద్ధి చెందాలి
### మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ పొట్లూరి బసవరావు

**గన్నవరం, ఆగస్టు 31, మేజర్ న్యూస్ :** గన్నవరం మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ పొట్లూరి బసవరావు దంపతులు ఆదివారం తమ నివాసంలో లక్ష్మీ గణపతి హోమాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రత్యేక పూజలు నిర్వహించి, నియోజకవర్గ ప్రజల యోగక్షేమాలను ఆకాంక్షించారు. ఈ సందర్భంగా బసవరావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ కార్యక్రమాలకు వినాయకుడి ఆశీస్సులు లభించాలని కోరుకుంటున్నాను. నేటి యువత ఆధ్యాత్మిక ధర్మాన్ని పెంపొందించుకోవాలి. ఉత్సవాలు, సంబరాలు, భజన కార్యక్రమాల్లో పాల్గొనడం ద్వారా భక్తి భావం పెరుగుతుంది. ఇవి యువతను మంచి మార్గంలో నడిపిస్తాయి అని తెలిపారు. కార్యక్రమంలో గణేష్ ఉత్సవ జిల్లా కమిటీ అధ్యక్షుడు కంభంపాటి హేమంత్, కోటేశ్వరరావు, కేసరపల్లి ఉప సర్పంచ్ జాస్తి శ్రీధర్ బాబు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు జాస్తి వెంకటేశ్వరరావు, సీనియర్ న్యాయవాది కలపాల వెంకటరమణ పాల్గొన్నారు.

### గణపతి పూజలలో పాల్గోన్న, ఉపసర్పంచ్ వేమా సురేష్ బాబు



**కంచికచర్ల ఆగస్టు 31 మేజర్ న్యూస్ :** గణపతి నవరాత్రుల్లో భాగంగా ఐదవ రోజు స్థానిక వసంత కాలనీలో సింగరపు శ్రీనివాసరావు (మెకానిక్ శ్రీను) ఇంటి వద్ద  ఏర్పాటు చేసిన వినాయకుని మండపంలో పట్టణ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఉపసర్పంచ్ వేమా సురేష్ బాబు.పట్టణ కార్యదర్శి దేవి రెడ్డి శ్రీనివాసరావు 324 ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా సురేష్ బాబు మాట్లాడుతూ గణపతి నవరాత్రి వేడుకలు జరుపుకోవడం మన సంస్కృతి లో భాగలని అన్నారు.ముఖ్యంగా వినాయక చవితి పండుగను పత్రి ఒక్కరు చిన్న పెద్ద తేడా లేకుండా పల్లెల్లో పట్టణాల్లో ప్రతి చోటా జరుపుకుంటారని సూచించారు. విఘ్నాలు కలగకుండా ప్రతి పని విజయవంతంగా పూర్తి అయ్యేందుకు మొదటి పూజ గణపతి తో మొదలు పెడుతురాని అన్నారు. అనంతరం అన్నదానం కార్యక్రమం ప్రారంభించి భక్తులకు అన్నదానం చేసారు. 2000 మంది భక్తులకి అన్నదానం నిర్వహించినట్లు కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఆకుల రామారావు,పోన్నపల్లి శ్రీనివాసరావు, సింగరపు శ్రీనివాసరావు, ముప్పు ప్రసాద్, మండల శివ, శ్యామ్, కృష్ణమూర్తి,, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

### అయిలూరి నర్సిరెడ్డిని పరామర్శించిన మొండితోక జగన్మోహనరావు



**నందిగామ, ఆగస్టు 31, మేజర్ న్యూస్:** కొణతాలపల్లి గ్రామం లో పార్టీ సీనియర్ నాయకులు అయిలూరి నర్సిరెడ్డి గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ  హాస్పటల్లో చికిత్స అనంతరం  ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. సమాచారం తెలుసుకున్న  నందిగామ మాజీ శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్మోహనరావు పార్టీ నాయకులతో కలిసి నర్సిరెడ్డి నివాసానికి వెళ్లి ఆయనను పరామర్శించారు, ఆయన మెడికల్ రిపోర్టులు పరిశీలించి పలు ఆరోగ్య సూచనలు చేశారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను కలిసి ధైర్యం చెప్పారు.

# గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం ఆత్మీయ సమావేశం



**నందిగామ, ఆగస్టు 31, మేజర్ న్యూస్:** డివిజన్ ఏరియా కమిటీ ఆధ్వర్యంలో, గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం ఆంధ్రప్రదేశ్, అమ్మ డయాగ్నస్టిక్స్ సెంటర్ వారి సహకారంతో నిర్వహించిన ఆర్ఎంపీల ఆత్మీయ సమావేశం ఆదివారం నాడు నందిగామ పట్టణం రైతుపేట ఓసి క్లబ్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ గ్రామీణ వైద్యులు పల్లె ప్రజలకు ప్రాథమిక వైద్య సేవలను అందిస్తూ సమాజానికి అండగా నిలుస్తారని, వారిని గ్రామ దేవుళ్లతో సమానం చేయవచ్చని ప్రశంసించారు. అత్యవసర పరిస్థితుల్లో గ్రామీణ వైద్యులే ముందుకు వచ్చి ప్రాణాలను కాపాడుతున్నారని, వారి సేవలు చిరస్మరణీయమని అన్నారు. ఈ కార్యక్రమం అనంతరం సురాబత్తుల కోటేశ్వరరావు (అమ్మ కోటి) కుమార్తె మేఘన జన్మదిన వేడుకలు కూడా నిర్వహించబడ్డాయి. ఈ వేడుకలలో ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పాల్గొని మేఘనకు ఆశీస్సులు అందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ మండవ కృష్ణకుమారి, నందిగామ డివిఆర్ గవర్నమెంట్ హాస్పిటల్ చైర్మన్ వేపూరి నాగేశ్వరరావు, కూటమి నేతలు, సంఘానికి చెందిన ప్రతినిధులు,వైద్యులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

### జి.కొండూరు మండల అధ్యక్షులుగా నియమితులైన వెంకటేశ్వరరావుకి అభినందన



**జి కొండూరు మేజర్ న్యూస్ :** శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్  ఆశీస్సులతో జి.కొండూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా నియమితులైన వేములకొండ వెంకటేశ్వరరావు ని  పినపాక గ్రామంలోని వారి నివాసంలో మండలంలోని పలువురు తెలుగుదేశం పార్టీకి చెందిన నాయకులు జి.కొండూరు గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు ఉయ్యూరు చంద్రశేఖర్, చెవుటూరు గ్రామ నాయకులు రామిశెట్టి నారాయణ స్వామి మర్యాద పూర్వకంగా కలిసి శాలువా కప్పి ఘనంగా సత్కరించి అభినందించారు, ఆయన మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి నన్ను మండల పార్టీ అధ్యక్షుడిగా ఎంపిక చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి మంత్రి నారా లోకేష్ కి ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ కి పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాద్( చిన్ని )కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు అనంతరం పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు ఈ కార్యక్రమంలో పినపాక గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గాలి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

### అసిస్టెంట్ మేనేజర్‌కు సన్మానం



**ఏ.కొండూరు, మేజర్ న్యూస్:** మండలంలోని చీమలపాడు ఆంధ్ర ప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ లో విధులు నిర్వహిస్తున్న అసిస్టెంట్ మేనేజర్ మంజూష కు వివోఏలు, సిసి శాలువాలతో పూలదండలతో ఘనంగా సన్మానించారు. చీమలపాడు ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకులో సుమారు గత రెండు సంవత్సరాలుగా అసిస్టెంట్ మేనేజర్ గా విధులు నిర్వహించి బదిలీపై వెళ్తున్న సందర్భంగా సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సిసి విజయనిర్మల, వివో ఏలు ఆళ్ల ఉమాదేవి, మరీదు కుమారి, కృష్ణకుమారి, టి విజయలక్ష్మి, నాగరత్నం, రఘు పాల్గొన్నారు.

### వినాయక చవితి నవరాత్రుల సందర్బంగా ఒకే రోజు ఎనిమిది విగ్రహాలకు విరాళాలు అందజేసిన లంక లితీష్



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** మైలవరంలోని వినాయక చవితి నవరాత్రుల సందర్భంగా పలు విగ్రహాలను ఏర్పాటు చేయగా ఆదివారం ఒకేరోజు ఎనిమిది వినాయకుని విగ్రహాల మండపాల వద్ద జరుగు పూజా కార్యక్రమాల్లో తెలుగు యువత అధ్యక్షులు లంక లితీష్ పాల్గొన్నారుఈ సందర్భంగా మాదాస్ కాలనీ, వడ్డెర బజారు, దేవుని చెరువులోని విగ్రహాల మండపాలు మొత్తంగా కలిపి ఒకే రోజు ఎనిమిది విగ్రహాల మండపాలను సందర్శించి భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలలో పాల్గొని, ఆ వినాయకుని ఆశీస్సులు రాష్ట్ర ప్రజలపై ఎల్లవేళలా ఉండాలని కోరుకుంటూ, మైలవరం నియోజకవర్గం ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ స్ఫూర్తితో తెలుగు యువత అధ్యక్షుడు లంక లితీష్ ప్రతి విగ్రహ కమిటీకి 5000 రూపాయల  చొప్పున అందజేశారుఈ కార్యక్రమంలో తెలుగుయువత, భక్తులు, విగ్రహ కమిటీల సభ్యులు పాల్గొన్నారు..

### మర్యాదపూర్వకంగా కలిసిన ఇమ్మానియేల్



**ఏ.కొండూరు, మేజర్ న్యూస్:** వినాయక చవితి నవరాత్రుల సందర్భంగా మర్యాదపూర్వకంగా భారతీయ జనతా పార్టీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులుఅడ్డూరి శ్రీరామ్ నీ భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చా  స్టేట్ జోనల్ ఇంచార్జ్  తేనేటి ఇమ్మానుయేలు, ఏ.కొండూరు మండల బిజెపి అధ్యక్షులు  గుడిపూడి నాగమల్లేశ్వరరావు  మర్యాదపూర్వకంగా కలసి వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు.

### పైలట్ స్వీతిన్ రాస్కు ఘనసన్మానం




**చల్లపల్లి,మేజర్ న్యూస్ :** ఐవీఎం డైరెక్టర్ డా. వేములపల్లి సురేష్ తనయుడు స్వితిన్ రాస్ లం డన్లో డెమొస్టిక్ ఎయిర్లైన్స్ కో- పైలట్ నుంచీ పైలట్గా ప్రమోట్ కావటంతో చల్లపల్లి ఉపసర్పంచ్ మ ఎమ్మనేని నాని ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణరావు, ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ చేతులమీదుగా స్వితిన్రాస్ న్ను సన్మానించి జ్ఞాపికలు అందచేశారు.

### పిఎసిఎస్ కార్య నిర్వహణ అధికారుల పదవీ విరమణ



**కంచికచర్ల ఆగస్టు 31 మేజర్ న్యూస్ :** 38 సంవత్సరాలుగా సహకార సంఘంలో వివిధ హోదాలలో పనిచేస్తూ ఉద్యోగ విరమణ చేసిన గొట్టుముక్కల ప్రాథమిక  వ్యవసాయ సహకార పరపతి సంఘ ముఖ్య కార్య నిర్వహణాధికారి ముప్పాళ్ళ వెంకటేశ్వరరావు ను, వేములపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘ ముఖ్య కార్యనిర్వహణాధికారి వసంత వెంకటేశ్వరస్వామి ని కృష్ణా జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ కంచికచర్ల బ్రాంచ్ పరిధిలోని సహకార సంఘాల సిబ్బంది, బ్రాంచ్ సిబ్బంది సత్కరించిన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న బ్యాంకు జనరల్ మేనేజర్ ఎన్ రంగబాబు మాట్లాడుతూ వారు దీర్ఘ కాలంగా సంఘ సభ్యులకు వారు అందించిన సహకారాన్ని సేవలను గుర్తుచేస్తూ, సంఘాభివృద్ధికి తద్వారా బ్యాంకు అభివృద్ధికి వారు చేసిన కృషిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ చీఫ్ మేనేజర్ వై గీతా భారతి, మేనేజర్ ఎం మౌలేశ్వరరావు, సూపర్వైజర్లు కె శ్రీను, బి హరీష్ నాయక్, సహకార  సహాయ రిజిస్ట్రార్ సి హెచ్ రామతీర్థ వివిధ సహకార సంఘాల సి ఈ ఓ లు,సిబ్బంది పాల్గొన్నారు.

# జి.కొండూరు మండల వైసీపీ ఎస్సీ సెల్ అనుబంధ విభాగ అధ్యక్షుడిగా పెయ్యాల ప్రతాప్



**జి.కొండూరు మేజర్ న్యూస్:** వైఎస్ఆర్సిపి ఇంచార్జ్ జోగి రమేష్ మండల వైఎస్ఆర్సిపి ఎస్సి సెల్ అధ్యక్షుడిగా పేయ్యల ప్రతాప్ ను ఎంపిక చేశారు. జి కొండూరు మండల పార్టీ అధ్యక్షుడు జడ రాంబాబు తెలిపారు మాజీ మంత్రి మైలవరం నియోజకవర్గ ఇన్చార్జ్ జోగి రమేష్ జి. కొండూరు మండలం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండల ఎస్సీ సెల్ అనుబంధం అధ్యక్షుడిగా పెయ్యాల ప్రతాప్ ను నియమించి పుష్ప గుచ్చం అందించి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా జోగి రమేష్ మాట్లాడుతూ జి.కొండూరు మండలంలోని ప్రతి గ్రామంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి బలోపేతానికి కృషి చేయాలని అందరినీ కలుపుకుని రానున్న ఎన్నికల్లో వైఎస్ జగన్మోహన్ రెడ్డి ని ముఖ్యమంత్రిగా చేసుకోవాలని ఈ సందర్భంగా తెలియజేశారు.

ఈ సందర్భంగా జి కొండూరు మండల ఎస్సీ సెల్ అనుబంధం విభాగ అధ్యక్షుడిగా నియమితులైన పెయ్యాల ప్రతాప్ మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల్లో పర్యటించి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి చేయడానికి పార్టీని బలోపేతం చేయడానికి నా వంతుగా శక్తివంచన లేకుండా కృషి చేస్తానని, ఈ తెలుగుదేశం కూటమి ప్రభుత్వం చేస్తున్న అన్యాయాలను అక్రమాలను అరాచకాలను ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలలోకి తీసుకు వెళ్తానని తెలియజేశారు. నా మీద నమ్మకం ఉంచి నాకు ఈ బాధ్యతలు అప్పగించిన మైలవరం నియోజకవర్గం ఇన్చార్జి జోగి రమేష్‌కి తన యొక్క ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. అలాగే నాకు ఈ పదవి రావడానికి సహకరించిన జి కొండూరు మండల పార్టీ అధ్యక్షులు జడ రాంబాబు కి ఆయా నాయకులకు కార్యకర్తలకు అభిమానులకి సీనియర్ నాయకులకు ప్రతి ఒక్కరికి పేరు పేరున నా యొక్క హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను అని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జి కొండూరు మండల అధ్యక్షుడు జడ రాంబాబు, వెలగలేరు గ్రామ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు యర్రగుంట సుకుందరావు (ఎన్టీఆర్ వైస్సార్సీపీ జిల్లా యువజన సెక్రెటరీ ), నాయకులు మిక్కిలి శేషయ్య, ఎర్రగుంట తిరుపతయ్య, చలువది నాగరాజు,కోవ్వల అశోక్, గొర్రె రవి, యర్రగుంట కోటయ్య, బొడ్డు ప్రసాద్, గంగుల సాంబయ్య, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జి కొండూరు మండల ఆయా గ్రామాల సర్పంచులు ఎంపీడీసీలు కార్యకర్తలు అభిమానులు సీనియర్ నాయకులు అందరూ పాల్గొని కార్యక్రమంలో విజయవంతం చేశారు



## గణేష్ నిమజ్జన ఏర్పాట్లు పరిశీలన

**నందిగామ, ఆగస్టు 31, మేజర్ న్యూస్:** మునేటి తీరాన ఏర్పాటు చేసిన గణేశ నిమజ్జన కార్యక్రమం ఏర్పాట్లను బిజెపి సీనియర్ నాయకులు కేదార్నాథ్ శర్మ హిందూ జాగృతి సభ్యులతో కలిసి పరిశీలించారు.పోలీసు శాఖ, నందిగామ మున్సిపాలిటీ ఏర్పాట్లు బాగున్నాయని సంతృప్తి వ్యక్తం చేశి ధన్యవాదాలు తెలిపారు.దీనితోపాటు ఒక క్రేన్ ని కూడా ఏర్పాటు చేస్తే బాగుంటుందని మున్సిపల్ కమిషనర్ కి సిఐ కి విజ్ఞప్తి చేశారు.తొమ్మిది రోజులు పూజలు అందుకున్న గణపతిని బ్రిడ్జి పైనుంచి పడేయటం మంచిది కాదని ఆయన తెలిపారు.గణపతి మండపాలు ప్రతిష్టించినటువంటి ప్రతి ఒక్కరు కూడా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని నందిగామ మునేటి తీరాన వినాయకుని విగ్రహాలు నిమజ్జనం చేయాలని కోరారు మునేట్లో నీరు కూడా బాగా వస్తున్నదని సరదాగా కూడా లోపలి దిగవద్దని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి తులసి కృష్ణతోపాటు జాగృతి సభ్యులు ఎంద్రపల్లి సుబ్బారావు, రాయల జానకి రామారావు,బండ్లమూడి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



## డా. అనిల్ కుమార్ ఉద్యోగ విరమణ సన్మాన కార్యక్రమం

**జగ్గయ్యపేట, ఆగస్టు 31, మేజర్ న్యూస్ :** జగ్గయ్యపేట పట్టణంలోని హోటల్ గ్రాండ్ వధూవర్ లో నిర్వహించిన డా. అనిల్ కుమార్ ఉద్యోగ విరమణ సన్మాన కార్యక్రమంలో ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య - శ్రీదేవి (అమ్మాజీ) దంపతులు పాల్గొని, డాక్టర్ అనిల్ కుమార్ దంపతులను శాలువాతో సత్కరించి సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,డా. అనిల్ కుమార్ నా స్నేహితుడు. ఉద్యోగ విరమణ అనేది జీవితంలో ఒక విశిష్టమైన మైలురాయి. ఎన్నో సంవత్సరాల పాటు సమాజానికి, ప్రజలకు వైద్య సేవలు అందించిన ఆయన కృషి చిరస్మరణీయంగా నిలిచిపోతుంది. అంకిత భావం, క్రమశిక్షణ, సేవా తపనతో వైద్య వృత్తిని పూజ్యమైనదిగా నిలబెట్టిన డాక్టర్ అనిల్ కుమార్ జీవన విధానం నేటి తరానికి ఆదర్శం.భవిష్యత్తులో కూడా ఆయన ఆయుష్షుతో, ఆరోగ్యంతో ఆనందంగా ఉండాలని, సమాజానికి మార్గదర్శకత్వం అందించాలని హృదయపూర్వకంగా కోరుకుంటున్నాను." అని ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య గా అన్నారు.

# హామీలు అమలు చేయడంలో టీడీపీ ప్రభుత్వం విఫలం

**ఏ కొండూరు, మేజర్ న్యూస్:** ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయడంలో టిడిపి ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందని తిరువూరు నియోజకవర్గ వైయస్ఆర్సిపి ఇన్చార్జి నల్లగట్ల స్వామిదాస్ విమర్శించారు. ఏ కొండూరు అడ్డరోడ్డు సమీపంలోని మ్యాంగో మార్కెట్ యార్డులో ఆదివారం బాబు షూరిటీ మోసం గ్యారెంటీ, వైఎస్ఆర్సిపి మండల స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నల్లగట్ల స్వామి దాస్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజాగళం అనే పేరుతో డాక్యుమెంటరీని విడుదల చేసిందని ఇంతవరకు నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి నెల 3000 ఇస్తాము అన్న హామీని కూటమి ప్రభుత్వం అమలు చేయలేదని విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన హామీలుఅమలు చేస్తామని అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం చంద్రబాబు, పవన్ కళ్యాణ్ హామీలు అమలులో ప్రజలకు వెన్నుపోటు పొడిచారని ఆవేదన వ్యక్తం చేశారు. టీడీపీ బిజెపి జనసేన మాయ మాటలు చెప్పి రాష్ట్రప్రజలతోఓట్లు వేయించుకొని ప్రజలకు నట్టేట ముంచారన్నారు. అమలు కాని హామీలతో ప్రజా సమస్యలను గాలికి వదిలేసి ఈ రోజున ప్రభుత్వం ఇంకా ప్రజలకు కల్లబొల్లి మాటలు చెబుతూ ముందుకు వెళ్లే ప్రయత్నం చేస్తుందన్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో కులం మతం చూడకుండా అన్ని వర్గాల వారికి అన్ని పార్టీల వారికి సంక్షేమ పథకాలను జగన్ ప్రభుత్వం అందించిందని గుర్తు చేశారు. ఈ రోజున కూటమి ప్రభుత్వం ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలలో కొన్నిటిని కూడా నెరవేర్చలేక పోయిందనిప్రభుత్వ తీరును దుయ్యబట్టారు. అధికారంలోకి వచ్చిన 14 నెలల కాల పరిమితిలోనే రాష్ట్ర ప్రజలకు 19 వేల కోట్ల అదనపు విద్యుత్ భారాన్ని వేసిన ఘనుడు చంద్రబాబు అని అన్నారు. ప్రజా సమస్యలను గాలికి వదిలేసి చంద్రబాబు, పవన్ కళ్యాణ్ లు రాష్ట్ర అభివృద్ధి పేరుతో స్పెషల్ ఫ్లైట్లో తిరగడం సరిపోతుందని ఈ విధంగా ప్రజల సొమ్మును రాష్ట్ర ప్రభుత్వం లూటీ చేస్తున్నారన్నారు. వైయస్సార్ ఆరోగ్యశ్రీ



పథకం ద్వారా కార్పొరేట్ హాస్పిటల్లో ఉచిత వైద్యం చేసేవారని ఈనాడు కార్పొరేట్ హాస్పిటల్ కి వెళితే పేదలకు ఉచిత వైద్యం అందటం లేదని అన్నారు. వైసిపి ప్రభుత్వం ఇస్తున్న సంక్షేమ పథకాలు అందిస్తుంటే చంద్రబాబు, పవన్ కళ్యాణ్ లో రాష్టం మరో శ్రీలంక అవుతుందని అన్నారని ఇప్పుడు వీరు చేస్తున్న అప్పులుకి రాష్టం ఏమి అవ్వాలి అని ప్రశ్నించారు. పేదరిక నిర్మూలన పేరుతో పి ఫోర్ తో పేదలను బంగారు కుటుంబాలుగా తీర్చిదిద్దుతాం అంటున్న కూటమి ప్రభుత్వానికి ఆయన ఒక సవాల్ ను విసిరారు. ఏ కొండూరు మండలంలో ఎస్సీ ఎస్టీ బీసీలతో పాటు పేదరికంలో ఉన్న కుటుంబాలు చాలా ఉన్నాయని పి ఫోర్ ద్వారా ఎన్ని కుటుంబాలను అభివృద్ధి చేస్తారో వేచి చూద్దామన్నారు. కూటమి ప్రభుత్వం చెప్పే మాయమా టలను ప్రజలు నమ్మే స్థితిలో లేరని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర గ్రీవెన్స్ సెల్ జనరల్ సెక్రటరీ నరెడ్ల వీరారెడ్డి, జడ్పిటిసి, మండల వైఎస్సార్ సీపీ అధ్యక్షులు భూక్యాగనియా,ఎంపీపీ కాలసాని నాగలక్ష్మి చెన్నారావు, వజ్రాల బ్రహ్మానందరెడ్డి తిరువూరు నియోజకవర్గ సర్పంచుల సంఘం అధ్యక్షుడు టి.సురేష్ వైసిపి నాయకులు తుమ్మూరు వెంకటేశ్వరరెడ్డి, వివిధ గ్రామాలకు చెందిన ఎంపీటీసీలు సర్పంచులతో పాటు మాజీ పిఎసిఎస్ అధ్యక్షులు గ్రామ పార్టీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు నాయకులు కార్యకర్తలు హాజరయ్యారు.

## ఘనంగా క్రికెట్ టోర్నమెంట్



**నందిగామ, ఆగస్టు 31, మేజర్ న్యూస్:** వికసిత్ పంచాయతీ కార్యక్రమంలో భాగంగా విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేసినేని శివనాద్ (చిన్ని) ఫౌండేషన్ ఆధ్వర్యంలో వీరులపాడు మండలం జమ్మవరం గ్రామంలో క్రికెట్ టోర్నమెంట్ ఘనంగా నిర్వహించారు. ఈ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్ అనంతరం జరిగిన బహుమతి ప్రదానోత్సవానికి ఏపీ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ క్రీడలు యువతలో క్రమశిక్షణ, జట్టు భావన, పోటీ తత్వం పెంపొందించడంతో పాటు శారీరక, మానసిక దృఢత్వాన్ని పెంచుతాయని పేర్కొన్నారు. వికసిత్ పంచాయతీ కార్యక్రమం ద్వారా గ్రామీణ యువతకు క్రీడా అవకాశాలు అందించటం అభినందనీయమని అన్నారు.కేశినేని ఫౌండేషన్ డైరెక్టర్ కేశినేని వెంకట్‌తో కలిసి విప్,ఎమ్మెల్యే ఫైనల్లో విజేతగా నిలిచిన జమ్మవరం లెవెన్స్ జట్టుకు బహుమతులు అందజేశారు. అనంతరం గ్రామాల వారీగా యువతకు క్రీడా కిట్లను పంపిణీ చేసి వారిని ప్రోత్సహించారు.ఈ కార్యక్రమంలో కేశినేని ఫౌండేషన్ ప్రతినిధులు,స్థానిక ప్రజాప్రతినిధులు, కూటమి నేతలు, క్రీడాభిమానులు, గ్రామ పెద్దలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని టోర్నమెంట్‌ను విజయవంతం చేశారు.

## ఏకత్వ పాఠశాలలో మెగా రక్త దాన శిబిరం



**నందిగామ, ఆగస్టు 31, మేజర్ న్యూస్:** పొన్నవరం సమీపం లోని ఏకత్వ పాఠశాల లో శనివారం మెగా రక్త దాన శిబిరం నిర్వహించారు. రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యం లో ఏర్పాటు చేసిన ఈ మెగా రక్త దాన శిబిరాన్ని నందిగామ చైతన్య విద్యా సంస్థల చైర్మన్ అమరనేని రమేష్ బాబు, ఏకత్వ పాంశాల డైరెక్టర్ అమరనేని మనోజ్ లు ప్రారంభించి రక్త దాన ఆవశ్యకతను వివరించారు. రెడ్ క్రాస్ సొసైటీ వైద్యాధికారి ఎస్. మదన్ మోహన్ రక్త దానం ఉపయోగాలు, ఎవరెవరు రక్త దానం చేయవచ్చు అనే విషయాలను వివరించారు. అనంతరం నిర్వహించిన రక్త దాన శిబిరం లో చైతన్య డిగ్రీ విద్యార్థులు, ఏకత్వ పాటశాల విద్యార్థుల తల్లి తండ్రులు పాల్గొన్నారు.

## దుర్గమ్మకు వెండికిరీటం బహూకరించిన టీడీపీ నేత ముని కృష్ణ




**విజయవాడ, మేజర్ న్యూస్ :** ఏలూరు జిల్లా దెందులూరు మండలం ఉండ్రాజవరం గ్రామంలో శ్రీ కనకదుర్గ అమ్మవారికి రూ.51వేల విలువ చేసే వెండి కిరీటం, వెండి పూల దండను ఎన్టీఆర్ జిల్లా విజయవాడకి చెందిన టీడీపీ నాయకులు ముని కృష్ణ, ముని వెంకట లక్ష్మి, ముని చరణ్ తేజలు బహూకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమ్మ లగన్న అమ్మ కనకదుర్గమ్మ వారి కృపాకటాక్షాలు ప్రతి ఒక్కరిపై ఉండాలని, ఆ తల్లి దీవెనలు ఎళ్ల వేళలా అందరి జీవితాలలో ఉండాలని కోరుకుంటున్నామన్నారు.

## నిమర్జన ఏర్పాట్లను స్వయంగా పరిశీలించిన సీపీ

**విజయవాడ క్రైం, మేజర్ న్యూస్ :** వినాయక చవితి మహోత్సవాలలో భాగంగా ఐదవ రోజు, ఆదివారం కావడంతో అత్యధికంగా వినా యక స్వామి నిమర్జన ఊరేగింపులు ఉన్నందున ఎన్.టి.ఆర్. జిల్లా పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు ప్రజలకు ఎక్కడా ఎటువంటి అసౌకర్యం కలుగకుండా, ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా భక్తులు అందరూ ఆనందోత్సవాలతో శాంతి భద్రతల మధ్య ప్రశాంతమైన వాతావరణంలో వినాయక నిమర్జన ఊరేగింపు కార్యక్రమాలు చేసుకోవాలనే ఉద్దేశ్యంతో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు. ఊరేగింపులు జరిగే అన్ని ప్రదేశాలలో, నిమర్జనం జరుగు ప్రదేశాలలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగిస్తూ డ్రోన్ కెమెరాలుచ సి.సి .కెమెరాలను ఏర్పాటు చేసి వాటిని కమాండ్ కంట్రోల్ కు అనుసంధానం చేశారు. ఈ నేపథ్యంలో సీపీ ఎస్.వి.రాజ శేఖర బాబు కమాం డ్ కంట్రోల్ నుండి విన యక నిమర్జన ఊరేగింపులను, నిమర్జన కార్యక్రమాలను స్వయంగా పర్యవే క్షించి ఎప్పటికప్పుడు అధికారులకు , సిబ్బందికి సూచనలు చేస్తూ అప్రమత్తం చేశారు.

# అన్నదానాలు మంచి సాంప్రదాయానికి ప్రతీక


**విజయవాడ తూర్పు, మేజర్ న్యూస్ :** పండుగల సందర్భంలో అన్నదానాలు చేయడం తెలుగు సమాజంలో ఒక గొప్ప సాంప్రదాయమని టీడీపీ యువ నాయకులు గద్దె క్రాంతి కుమార్ పేర్కొన్నారు. ఎదుటివారి ఆకలి తీర్చడం ద్వారానే దేవుడు కూడా మనపై కరుణ చూపుతాడని ఆయన అన్నారు. ఆదివారం ఉదయం విజయవాడ తూర్పు నియోజకవర్గ పరిధిలోని 7వ డివిజన్ చంద్ర రాజేశ్వరరావు నగర్ వినాయక చవితి పందిర్లలో టీడీపీ యువ నాయకుడు గద్దె క్రాంతి కుమార్ పాల్గొని భక్తులతో కలిసి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమాలను ప్రారంభించి భక్తులకు స్వయంగా భోజనం వడ్డించారు. వినాయక చవితి పందర్లోని కమిటీ సభ్యులు గద్దె క్రాంతికుమార్ కు శాలువాలు అందించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గద్దె క్రాంతి కుమార్ మాట్లాడుతూ పండుగల ద్వారా పేదా–ధనికా అనే తేడా లేకుండా భక్తులు ఒక్కటిగా కలిసిపోతారని, ఇది సమాజంలో ఐకమత్యాన్ని పెంపొందిస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. చిన్నపిల్లల్లో స్నేహభావం, ఐక్యతా స్ఫూర్తి పెంపొందించడంలో భక్తితో కూడిన సేవా కార్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తాయని గద్దె క్రాంతి అన్నారు.

మానవతా దృక్పథం కలిగిన సమాజం నిర్మాణానికి ఇలాంటి సేవలు చాలా అవసరమని, వినాయక చవితి వేడుకల్లో యువత చురుకుగా పాల్గొని సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నారన్నారు. వినాయక చవితి పండుగ అంటే భక్తి, ఐక్యత, సత్సంబంధాలకు ప్రతీక అని ఆయన గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో పటమట సతీష్ చంద్ర, దయాల శిరీష గాంధీ, పూసర్ల లక్ష్మణ్, జాగరపు బాలు, పెనుగొండ శ్రీను, బద్దా మాణిక్యం, శివలక్ష్మి, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## గణపతి సేవా సమితి ఆధ్వర్యంలో వినాయక ఉత్సవాలు



**గన్నవరం, ఆగస్టు 31, మేజర్ న్యూస్ :** గన్నవరం కొత్తపేటలోని తాడిశెట్టి వెంకటేశ్వరరావు ఇంటి వద్ద ఏర్పాటు చేసిన పందిరి వద్ద శ్రీ విఘ్నేశ్వర స్వామి వారి ప్రత్యేక పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం ప్రత్యేక పూజలు, తీర్థప్రసాదాల పంపిణీ జరిగాయి. మధ్యాహ్నం 12:30 గంటలకు అన్నదాన కార్యక్రమం, సాయంత్రం 4 గంటల నుండి స్వామి వారి గ్రామోత్సవం అత్యంత వైభవంగా కొనసాగింది. ఈ ఉత్సవాలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ విఘ్నేశ్వరుని ఆశీర్వాదం పొందారు. కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించిన భక్తులందరికీ గణపతి సేవా సమితి సభ్యులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు తాడిశెట్టి వెంకటేశ్వరరావు, తాడిశెట్టి నాగయ్య, నక్కా శ్రీనివాసరావు, తాడిశెట్టి యశ్వంత్ కుమార్, కర్నాటి నాగభూషణం, అబ్దుల్ ఖదీర్ ఖాన్, పఠాన్ ముస్తాన్ వలి, షేక్ మగ్బుల్ బాషా, అనిమి శెట్టి దత్త సాయి నందన్, తాడిశెట్టి వెంకట నాగమల్లేశ్వరరావు, నక్క వంశీ, గ్రామ పెద్దలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో ఎస్సీ, బీసీ కాలనీలలో వినాయకుని పూజలు



**పామర్రు మేజర్ న్యూస్ :** విశ్వ హిందూ పరిషత్ కృష్ణా జిల్లా అధ్యక్షులు డా. బూరగడ్డ శ్రీనాథ్ పిలుపు మేరకు పామర్రు మండలం లోని జుఝవరం, నిమ్మకూరు, అడ్డాడ, పామర్రు ఎస్.సి, బి. సి కాలనీ లలో వినాయకునికి ప్రత్యేక పూజలు పామర్రు మండల విశ్వ హిందూ పరిషత్ నిర్వహిస్తోందని పామర్రు విహెచ్ పి ప్రకండ్ అధ్యక్షులు అరిగెల బాలుడు, ఖండ అధ్యక్షులు జుజ్జవరం కొండలు వెల్లడించారు, జిల్లా అధ్యక్షులు డా. శ్రీనాథ్ ఆశయం దళిత, బడుగు, బలహీన వర్గాల వారిలో హిందూ దార్మిక శక్తి ని పెంపొందించాలనే లక్ష్యం కోసం కృషి చేస్తున్నామని, ప్రతి హిందూ పండుగ ఇకనుండి దళితవాడల్లో, బలహీన వర్గాల కాలనీల్లో నిర్వహిస్తామని వారు వివరించారు, ఆదివారం మండలం లోని బిసి, ఎస్ సి కాలనీల లోని వినాయక విగ్రహాలను విశ్వ హిందూ పరిషత్ జిల్లా ప్రతినిధులు రాజశేఖర్, నాగరాజు, రవి, పాండు రంగారావు, ప్రసాద్ తదితరులు సందర్శించి పూజలు నిర్వహించారు.

# ఆంధ్రప్రదేశ్ రూరల్ గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం ప్రమాణస్వీకారం

## నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపిన ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య, ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్



**నందిగామ, ఆగస్టు 31, మేజర్ న్యూస్:** పట్టణం లోని మధిర ఆర్చి రోడ్ ఆర్.ఎస్. గార్డెన్స్‌లో ఆదివారం నాడు రూరల్ గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం, ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో రాష్ట్ర, జిల్లా, డివిజన్, నియోజకవర్గ స్థాయి నూతన కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకార మహోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య, ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ ముఖ్య అతిథిగా హాజరై నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సంఘ ప్రతినిధులకు శుభాకాంక్షలు తెలిపి లాంచనముగా లోగోను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో ప్రాథమిక ఆరోగ్య సేవలందించడంలో గ్రామీణ వైద్యుల పాత్ర ఎంతో ముఖ్యమైందని, వీరి కృషి సమాజానికి ఎంతో దోహదం చేస్తుందని పేర్కొన్నారు. పల్లె పల్లెలో ప్రజల ఆరోగ్య భద్రత కోసం ఎల్లప్పుడూ సమర్పణ భావంతో పనిచేయాలని, వైద్యసేవలో మరింత నిబద్ధతతో ముందుకు సాగాలని సూచించారు. అలాగే ప్రభుత్వం ప్రజారోగ్య రంగాన్ని బలోపేతం చేయడానికి పలు చర్యలు తీసుకుంటోందని, వైద్యులు కూడా అందులో భాగస్వాములై ప్రజలకు మరింత మేలు చేయాలని ఆమె ఆకాంక్షించారు. ఈ మహోత్సవంలో సంఘానికి చెందిన రాష్ట్ర, జిల్లా, డివిజన్, నియోజకవర్గ స్థాయి కొత్త ప్రతినిధులు ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలు స్వీకరించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి, కూటమి నేతలు, సంఘం రాష్ట్ర అధ్యక్షులు, స్థానిక నాయకులు డివి నాగేశ్వరరావు, పట్టణ ప్రముఖులు, వైద్యులు పాల్గొన్నారు.






## గణపతి లడ్డు పాటకు పోటీ పడుతున్న భక్తులు

**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** వినాయక చవితి పర్వదినాలను పురస్కరించుకుని ఏర్పాటుచేసిన వినాయక చవితి పందిళ్ళలో పీఠం వద్ద, గణపతి చేతిలో లడ్డూలను పెట్టడం ఆనవాయితీగా వస్తున్నది. ఇలా ఏర్పాటుచేసిన లడ్డూలను నిమజ్జనం రోజు వేలంపాట నిర్వహించి ఎక్కువ ధరకు పాట పాడుకున్న వారికి కమిటీ వారు లడ్డు ప్రసాదం అందజేస్తారు. గతం తో పోలిస్తే ఈ ఏడాది లడ్డు ప్రసాదం వేలం పాటలు అంతంతమాత్రంగానే సాగాయని చెప్పవచ్చు. ఆదివారం స్థానిక పోలీస్ స్టేషన్ ఎదురుగా పాత ఇండియన్ బ్యాంక్ లో మొబైల్స్ షాప్ యూనియన్ వారు ఏర్పాటు చేసిన కార్యసిద్ధి మహాశక్తి గణపతి విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన లడ్డును వేలంపాట ద్వారా దక్కించుకునేందుకు యువకులు పోటీపడ్డారు. ఈ పోటీలో రెండవ వార్డు లోని నాగబాబు మొబైల్స్ యక్కటి సూర్యచంద్రరావు కుమారులు 28 వేలకు పెద్ద లడ్డును కైవసం చేసుకున్నారు. మరో చిన్న లడ్డును టీ స్టాల్ యజమాని సురేష్ 9100 కు దక్కించుకున్నారు. స్థానిక మూడో వార్డులోని కోదండ రామాలయం వద్ద ఏర్పాటుచేసిన గణనాథుని 20వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం రాత్రి హనుమాన్ భజన బృందం ఆధ్వర్యంలో లడ్డు ప్రసాదం వేలంపాట నిర్వహించగా 15,500 రూపాయలకు అన్నపురెడ్డి నాగేశ్వరరావు విజయలక్ష్మి దంపతులు లడ్డు పసాదాన్ని దక్కించుకున్నారు.

## ఎడ్ల బండి పై వినాయకుని ఊరేగింపు



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** నేటి కాలంలో గణనాథుని ఊరేగింపు అంటే ఆ హంగామానే వేరుగా ఉంటుంది. తీన్మార్ డాన్స్ లు డీజే బాక్సులు యువతను హోరెత్తించే పాటలతో సాగుతున్న తరుణంలో హంగు ఆర్భాటం మేల తాళాలు డప్పు కోలాటాలు ఏమీ లేకుండా సాదాసీదాగా ఎడ్ల బండిపై గణనాయకుని విగ్రహాన్ని ఊరేగిస్తూ భక్తిశ్రద్ధలతో నిమజ్జనకు తరలి వెళ్లారు. స్థానిక గాలిగోపురం సమీపంలోని సీనియర్ జర్నలిస్ట్ సారంగపాణి అయ్యంగార్ ఇంటిముందు చిన్నారులు ఏర్పాటు చేసిన గణనాధుడికి ఐదు రోజులపాటు ఉదయము సాయంత్రము ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు పంచి ఆదివారం సాయంత్రం కనుమరుగు అవుతున్న ఎద్దుల బండి పై ఏర్పాటుచేసిన సింహాసనంపై గణనాథుని ఊరేగిస్తూ పులిగడ్డ వద్ద కృష్ణా నదిలో నిమజ్జనోత్సవం నిర్వహించారు. భారీ డీజే సౌండ్లతో తీన్మార్ డప్పు వాయిద్యాలతో కోలాహలంగా కొనసాగిన ఇండియన్ బ్యాంక్ ఆవరణలో మొబైల్స్ యూనియన్ వారు ఏర్పాటు చేసిన కార్యసిద్ధి మహాశక్తి గణపతి ఊరేగింపు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది


## విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్య నందు చందర్లపాడు, ఇబ్రహీంపట్నం, మైలవరం, గంపలగూడెం మండలాల్లో పని చేయుటకు విలేకరులు కావలెను.

ఇట్లు ఎన్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999